ఇస్లామ్‌కు వ్యతిరేకముగా ఇస్లామ్‌ను
కించ పరచు ఖాదియానీ రచనలను
విశదపరచు ఒక ముఖ్యమైన పుస్తకము

# ఖాదియానీలు ఇస్లామ్ నేరస్థులు


సంకలనము & కూర్పు

ముహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మీ



ప్రచురణ

మజ్‌లిసె తహఫ్ఫుజ్ ఖత్‌మె నుబువ్వత్ ట్రస్ట్,

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

ఇస్లామ్‌కు వ్యతిరేకముగా ఇస్లామ్‌ను
కించ పరచు ఖాదియానీ రచనలను
విశదపరచు ఒక ముఖ్యమైన పుస్తకము

# ఖాదియానీలు - ఇస్లామ్ నేరస్థులు


సంకలనము & కూర్పు

## ముహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మీ,

తెలుగు అనువాదము: అల్లాహ్ సంప్రీతిని కాంక్షించు,

**షేక్ ఖాదిర్ అలీ అన్వర్,**

విశ్రాంత ఉర్దూ జూనియర్ లెక్చరర్.
# 1-1948, పెద్దమసీదు వీధి, శ్రీకాళహస్తి -517644.
చిత్తూరు జిల్లా, సెల్ : 9618725846.



## ప్రచురణ

**మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్,**
**తెలంగాణ & ఆంధ్రప్రదేశ్**

## వివరములు

All Rights Reserved.


| | |
|---|---|
| పేరు | : ఖాదియానీలు – ఇస్లామ్ నేరస్థులు |
| సంకలన కర్త | : ముహమ్మద్ అర్షద్ అలీ, ఖాసిమీ. |
| అనువాదము | : షేక్ ఖాదిర్ అలీ అన్వర్ |
| పేజీలు | : 64 |
| కాపీలు | : 2000 |
| మొదటి ముద్రణ | : మార్చ్, 2015 |
| వెల | : Rs. 40/ |
| ప్రచురణ | : మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్, తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్. |


## లభించు ప్రదేశములు

1. **మజ్లిసె తహఫ్ఫుజ్ ఖత్మె నుబువ్వత్ ట్రస్ట్, తెలంగాణ & ఏ.పి.**
   అలమాస్ మసీదు ప్రక్కన, కాలి ఖబర్, చాదర్‌ఘాట్, హైదరాబాద్ – 24
   ఫోన్ : 9849436632, 9985030527
   Email: mtknap@gmail.com
2. **మక్తబ కలీమియ,** హజరాతె యూసుఫైన్(రహ్మ) చౌరాస్తా, నాంపల్లి, హైదరాబాద్. ఫోన్ : 9885655591
3. **హిందుస్థాన్ పేపర్ ఎంపోరియమ్,** చార్మినార్, హైదరాబాద్. ఫోన్: 9246543507
4. **హుదా డిస్ట్రిబ్యూటర్ల్,** పురానీహవేలీ, హైదరాబాద్. ఫోన్:040–24514892
5. **దక్కన్ ట్రేడర్స్,** మొఘల్‌పుర, హైదరాబాద్. ఫోన్: 040–24521777

# విషయ సూచిక

| వరుస నంబరు | విషయము | పేజీ నంబరు |
|---|---|---|
| | విషయసూచిక | iii - iv |
| | సుపరిచయ పద రత్నావళి | v - vi |
| | సంకలన కర్త విన్నప సుమాంజలి | vi - viii |

## మొదటి కాండము
## అంతిమ ప్రవక్తత్వ విశ్వాసము - ఖుర్ఆన్ మరియు హదీసు వెలుగులో

01. అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమునకు సంబంధించి పవిత్రమైన ఖుర్ఆన్ యొక్క 4 దివ్య సూక్తులు ........ 01
02. అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమును సమర్థించు ఆరు హదీసులు ........ 05
03. నేరస్థుడు తన నేరమును అంగీకరించు చున్నాడు ........ 09
04. ఇస్లామ్ షైతానీయ మతము ........ 10
05. మిర్జా ఖాదియానీ లేని ఇస్లామ్ నిర్జీవమైనది ........ 10

## రెండవ కాండము
## అల్లాహు తఆలాను కించపరచుట

01. నేను అల్లాహ్‌ను : మిర్జాగులామ్ ఖాదియానీ ప్రకటన ........ 12
02. అల్లాహు తఆలా యెడల తీవ్ర తప్పిదము ........ 13
03. అల్లాహు తఆలా యొక్క కార్య నిమగ్నత అతని దాసుల (సృష్టిజాలపు) నిమగ్నతతోపోలియుండునా? ........ 14

## మూడవ కాండము
## మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ను మరియు ఇతర ప్రవక్తలను తూలనాడుట

01. ఖాదియానీల విశ్వాసము : ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత కూడ వేలాది ప్రవక్తలు జన్మించ వచ్చును ........ 15
02. మిర్జా ఖాదియానీ తన్ను తాను ప్రవక్త అని చాటుకొనుట ........ 17
03. రసూల్ (స అ స ) గారి పట్ల హద్దులు మీరిన ధిక్కారములు ........ 19
04. మిర్జా గులామ్ ఖాదియానీ తానే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) అని ప్రకటించు కొనుట ........ 21
05. ప్రవక్తలనందరిని తృణీకరించుట ........ 28
06. ప్రవక్తలను హీనపరచుట అల్లాహ్ కోప కారణ మగును ........ 29
07. హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్‌ను కించపరచుట ........ 29
08. హజ్రత్ మూసా అలైహిస్సలామ్‌ను కించపరచుట ........ 29

09. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలామ్ గారిని కించపరచుట ............................ 30
10. మిర్జా ఖాదియానీ ఒక్కడే అందరు ప్రవక్తల కలయిక ............................ 30
11. మిర్జా గులామ్ ఖాదియానీ బనీఇస్రాయీలుల ప్రవక్తల కన్నను ఉన్నతుడు ......... 31

## నాలుగవ కాండము
## సహాబా (రజి.) మరియు అహ్లెబైత్ (రజి.) లను కించవరచుట

01. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి.) గారిని కించ పరచుట ............................ 32
02. హజ్రాతె షేఖైన్ అనగా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి.) మరియు హజ్రత్ ఉమర్ (రజి.) గార్లను కించపరచుట ............................ 32
03. హజ్రత్ అలీ (రజి.) గారిని కించపరచుట ............................ 32
04. హజ్రత్ ఫాతిమా (రజి.) గారిని లజ్జా రహితముగా కించపరచుట ............................ 33
05. హజ్రత్ అబూహురైరా (రజి.) గారిని కించపరచుట ............................ 33
06. హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి మనుమడు హజ్రత్ హుసైన్ (రజి.) గారిని కించపరచుట ............................ 33
07. వంద మంది హజ్రత్ హుసైన్ (రజి.) ల ఖుర్బానీలు మిర్జా ఖాదియానీ యొక్క ఒక్క నిముషమునకు సమానము ............................ 34

## ఐదవ కాండము
## ఖుర్ఆన్ మరియు హదీసులను కించవరచుట

01. మిర్జా ఖాదియానీ యొక్క మనోవాణి కూడ అల్లాహ్ ప్రవచనములే ............................ 36
02. పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథములో మార్పులు చేర్పులు ............................ 37
03. తనపై అల్లాహ్ వాణి అవతరించు చున్నదని ప్రకటించుట ............................ 37
04. ఖుర్ఆన్‌లో ఖాదియాన్ ప్రస్తావన ............................ 39
05. హదీసులు నమ్మదగినవి కాదు - మిర్జా ఖాదియానీ ఉవాచ ............................ 40

## ఆరవ కాండము
## హజ్ విధి మరియు తత్సంబంధ పవిత్ర క్షేత్రముల తృణీకరణ

01. మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వర యొక్క ఉన్నత మహిమలు అంతమొందినవి ............................ 42
02. ఖాదియాన్ యొక్క ఉన్నత మహిమలు ............................ 43
03. ఖాదియానీయుల వార్షికోత్సవము హజ్‌యాత్రకు ప్రత్యామ్నాయము ............................ 43
04. బైతుల్ ముఖద్దస్ ఖాదియాన్ (పంజాబ్) లో కలదు ............................ 47
05. కలిమ చదివికూడ ఖాదియానీలు ధర్మభ్రష్టులు - ఎందువల్ల? ............................ 48
06. ఖాదియానీల నేరములు క్లుప్తముగా ............................ 51

*******

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం

# సుపరిచయ రత్నావళి

నహ్మదుహూ వనుసల్లి అలా రసూలిహిల్ కరీమ్

ఖాదియానీ విధానము గడచిన ఒక శతాబ్దము నుండి ఇస్లామీ సమాజమును బాధించుచు, అల్లకల్లోల పరచుచున్న ఒక పెద్ద గాయము. అంతిమ ప్రవక్తత్వ విశ్వాస సేవకులు, ఈ గాయమును మాన్పుటకు శాయశక్తుల ప్రయత్నము చేయు చున్నారు. కాని ఇస్లామ్ శత్రువులు మరియు అంతిమ ప్రవక్తత్వ విశ్వాస ద్వేషుల నిరంతర పాషాణ ప్రయోగముల వల్ల, ఔషధ ప్రయోగము గావించు చుండినను, సదరు గాయము హర్షించ దగినంతగా మాన లేదు. దీనికి అనేక కారణము లున్నవి. వాటిలో **ఒకటి:** ఆధునిక తరము ఇస్లామ్ మత విద్యా విహీనులుగా నుండుట. ఇస్లామ్ ప్రాథమిక పరిజ్ఞానము కూడ లేకుండుట. ముఖ్యముగా తమ మతము యొక్క వాస్తవ రూపము, విశ్వాసముల పరిజ్ఞానము లేకుండుట. **రెండవది:** ఆధునిక ప్రసార మాధ్యముల ద్వారా సులువుగా మంచితో బాటు చెడు విషయములు సామాన్య జనులకు చేరువుగా యుండుట. ఇది ఈ కాలపు అత్యంత బాధాకర పరిస్థితి.

పరిస్థితులు ఎంత దిగజారినను, ఇస్లామ్ శత్రువులు ఎంత బలవంతులైనను, శత్రువు లందరు ఏకమైనను, సత్యాన్ని సత్యముగాను, అసత్యమును ఆసత్యముగాను నిరూపించుట ద్వారా సన్మార్గజ్యోతి వెలుగు చుండునట్లు ప్రయత్నించుటయే అంతిమ ప్రవక్తత్వ విశ్వాసులైన ఉలమాల పని. అంతిమ ప్రవక్తత్వ విశ్వాస పరిరక్షణ సమితికి హైద్రాబాద్ లో సదరు విశ్వాస పరిరక్షణకు గాను ఒక కేంద్ర మున్నది. ఇది అల్లాహ్ దయ వల్ల వీలైనంత వరకు “ఖాదియానియత్” ను వెంబడించుచు, దాని భావనా వ్యాప్తిని నిరోధించుటలో కృతార్థతతో కూడిన ప్రయత్నములు చేయుచున్నది.

ఈ చిరు పొత్తము ఈ ప్రయత్నములో ఒక చిన్న అస్త్రము. దీనిని సంకలనము కావించు భాగ్యము సదరు సమితి యొక్క క్రియాశీల సెక్రటరీ

జనాబ్ మౌలానా ముహమ్మద్ అర్షద్ అలీ ఖాసిమీ (ఆయన గారికి సన్మార్గ దార్శనికతాభివృద్ధి రస్తు) గారికి లభించి యున్నది. సదరు మౌలానా గారు ఈ చిరు పొత్తములో జనసామాన్యులకు అవగాహన కలుగు విధముగా తగిన రీతిలో ప్రభావ పూర్వక విషయములను సంకలనము గావించిరి. ఇవి వివేక వంతులు మరియు ఆత్మ గౌరవము గల ముస్లిమ్‌లకు "ఖాదియానీయుల అల్లరి"ని గురించిన అవగాహనకును, మరియు దీని నుండి తమ్ము తాము సంరక్షించు కొనుటకును ఉపయోగకరముగా నుండును. ఈ చిరు ప్రయత్నమును అల్లాహ్ అంగీకరించి, రచయితకు మహత్తర ప్రతిఫలమును మరియు ముస్లిమ్‌లకు పరిపూర్ణ లాభమును కలిగించుగాక!

21, ముహర్రముల్ హరామ్, హిజ్రీ.
26, నవంబరు, 2013 క్రీ.శ.

మౌలానా అబ్దుల్ ఖవీ,
కోశాధికారి,
అంతిమ ప్రవక్తత్వ విశ్వాస పరిరక్షణ సమితి,
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్.

---

# సంకలన కర్త విన్నప సుమాంజలి

పదునాలుగు వందల సంవత్సరముల నుండి ముస్లిమ్ సమాజము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అల్లాహ్ యొక్క అంతిమ ప్రవక్త అను విశ్వాసమునకు కట్టుబడి యున్నది. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి తరువాత ఏ ప్రవక్తయు రారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పవిత్ర వచనములలో అసత్య ప్రవక్తత్వవాదులు ముందు ముందు వచ్చెదరని తెలుపబడి యున్నది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి జీవిత కాలములోనే ఇటువంటి అసత్యవాదు బయలుదేరిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత వచ్చిన అసత్య ప్రవక్తత్వ వాదులను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ప్రవచించినట్లు, "కిజ్జాబ్" మరియు "దజ్జాల్" (అసత్యులు) అని తూలనాడినది.

ముసీలమ కిజ్జాబ్, అస్వద్ అన్సి, మరియు తలీహ అను (ముగ్గురు) వారు ప్రవక్తత్వపు చాటింపు చేసినప్పుడు, హజరాతె సహాబా కిరామ్ (రజి.) వీరి నుండి వారి ప్రవక్తత్వపు రుజువును కోరలేదు. మరియు వారి అసత్యమైనట్టియు

డొంకతిరుగుడు నిరూపణలను గూర్చి చర్చించలేదు. వారితో సహా వారిని విశ్వసించిన వారితో పోరి వారిని నరకానికి సాగనంపిరి. "యమామ యుద్ధము" అసత్య ప్రవక్తత్వవాది అయిన "ముసీలమ కిజ్జాబ్" మరియు హజరాతె సహాబా కిరామ్‌ల మధ్య జరిగినది. ఈ యుద్ధములో 1200 మంది సహాబాలు అంతిమ ప్రవక్తత్వ విశ్వాసముపై తమ అశువుల కానుకులను సమర్పించి, ప్రళయదినము వరకు రాబోవు మానవ జాతికి "హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అంతిమ ప్రవక్త అని, ఆయనగారి తరువాత ఎవరిని కూడ ప్రవక్తగా స్వీకరించుట జరుగదని, అట్టి విషయమును ముస్లిమ్ సమాజము సహించదని, ఎలుగెత్తి చాటిరి.

భారత దేశపు పంజాబ్ రాష్ట్రములోని గోర్‌దాస్‌పూర్ జిల్లాలోని ఒక కుగ్రామము "ఖాదియాన్"లో 1839 సంవత్సరమున పుట్టిన మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ కూడ, ప్రవక్తత్వపు చాటింపు చేసిన దురదృష్టుల జాబితాలో చేరిన వారిలో ఒకడు. ఇతడు 1901లో ప్రవక్తత్వపు ప్రకటన చేసినాడు. యూదులు, క్రైస్తవులు, మరియు ఇతర ఇస్లామ్ శత్రువులు, ఇతని అసత్య ప్రకటనకు సహాయ మందించి, నేటి వరకు ఇతనిని మరియు ఇతని వారసులను తమ ఏజంట్లుగా వాడుకొనుచు, వీరి ద్వారా ఇస్లామ్ పునాదులను కదిలించుటకు ప్రయత్నించు చున్నారు. ప్రపంచములో ఇతనిని విశ్వసించువారు, "ఖాదియానీలు" అనియు "అహ్మదీయులు" అనియు తమను తాము పరిచయము చేసుకొను చున్నారు. ఈ దుష్ట ఉద్యమము, ముస్లిమ్‌లలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పట్ల ఉన్న విశ్వాసపుటాత్మను అంతరింప జేయుటకు పన్నిన ఒక కుటిల పన్నాగము. యదార్థ మేమనగా, ఈ ఖాదియానీలు, ఇస్లామ్ శత్రువులైన యూదులు మరియు క్రైస్తవుల ఏజంట్లు. ఆగాషోరిష్ కాష్మీరీ (రహ్మ.) గారు ఇట్లు తెలిపిరి: "మిర్జా గులామ్ ఖాదియానీ" బ్రిటిష్ వారి ఆశయముల ఆత్మకుమారుడు. ఖాదియాన్ ప్రాంతము మిర్జాయీ తత్వము యొక్క జన్మప్రాంతము. "రబ్వా" మేథో కేంద్రము. "తల్ అబీబ్" తర్ఫీదు క్యాంపు. "లండన్" సురక్షిత ప్రాంతము. "మాస్కో" గురువు. "వాషింగ్‌టన్" దీని బ్యాంకు.

ఖాదియానీలు పైన పేర్కొన్న తమ అశుభ్ర ఆశయాలను, క్రియా రూప మిచ్చుటకు ఇస్లామ్‌ను ఆసరాగా తీసుకొను చున్నారు. కాని యధార్థ మేమనగా, వీరి ముఖములపై నుండి ఇస్లామ్ అను అందమైన ముసుగును తొలగించిన, వీరు "హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అంతిమ ప్రవక్తత్వమును నిరాకరించుటయే కాక అటువంటి విశ్వాసముపై తిరుగుబాటు చేయువారు" అను సత్యము బట్టబయ లగును. వీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత ప్రవక్తలు వస్తారని, అల్లాహ్ సందేశము (వహీ) అంతిమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత కూడ అవతరింపబడుతూ ఉంటుందని స్వయం కల్పిత విశ్వాస ముంచువారు. మరియు మిర్జా గులామ్ అహ్మద్‌ను, అతడు ప్రకటించు కొన్నట్లు, ఖాదియానీలు ప్రవక్తగానే కాక, స్వయముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కన్నా అధికుడని నమ్ముచున్నారు. ఇస్లామ్ మరియు ఇస్లామ్ సాంప్రదాయములను మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ కించపరచి నంతగా, యూదులు గానీ, క్రైస్తవులు గానీ కించపరచ లేదు. ఈ దుష్టుడు బ్రిటిషువారి ఒడిలో కూర్చుని యుండి, వారి ప్రోత్సాహ సహకారములతో ఇస్లామ్, మరియు ఇస్లామ్ సాంప్రదాయములను, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని కించ పరచుచు వచ్చెను. ఇంగిత జ్ఞానములేని అతని అనుయాయులు, మిర్జా ఖాదియానీ యొక్క అశుద్ధ మరియు తృణీకారపు రచనలను చదివి, అతని పట్ల ఏవగింపును ప్రదర్శింపక, మిర్జాను సత్యవంతుడని భావించి, తమ మరణాంతర పరలోక జీవితమును పాడు చేసుకొను చున్నారు. ఖసిరుద్దున్యా వల్ ఆఖిరహ్ (ఇహపరలోక భ్రష్టులైనారు).

ఇట్లు,

4, జిల్‌ఖఅ్‌దహ్, 1434, (హిజ్రీ.)
11. 09. 2013 (క్రీ. శ.)

ముహమ్మద్ అర్షద్ అలీ ఖాసిమీ,
సెక్రటరీ, అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసుల పరిరక్షణ సమితి, తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్.

# మొదటి కాండము
# అంతిమ ప్రవక్తత్వ విశ్వాసము - ఖుర్‌ఆన్ మరియు హదీసుల వెలుగులో

## 1. అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమునకు సంబంధించి పవిత్రమైన ఖుర్‌ఆన్ యొక్క 4 దివ్య సూక్తులు

పవిత్రమైన ఖుర్‌ఆన్, అల్లాహు తఆలా యొక్క సత్యసంధులు మరియు అంతిమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్‌పై అవతరించిన, అల్లాహ్ యొక్క అంతిమ పవిత్ర గ్రంథము. అల్లాహ్ యొక్క ఈ గ్రంథములో ఇస్లామ్ యొక్క మూల విశ్వాసములు మరియు బోధనలున్నవి. అల్లాహ్ ఏకత్వము, ప్రవక్తత్వము, మరణాంతర పరలోక జీవితమునకు సంబంధించిన విషయములు వివరముగా బోధింపబడి యున్నవి. ఇస్లామ్ యొక్క మూల విశ్వాసములలో ఒకటి "అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసము కలిగియుండుట" కూడ యున్నది. పవిత్రమైన ఖుర్‌ఆన్ గ్రంథములో 100 సూక్తుల ద్వారా ఈ విషయము వివరింపబడి యున్నది. హజ్రత్ మౌలానా ముఫ్తి షఫీ ఉస్మానీ (రహ్మతుల్లాహి అలైహ్) గారు తమ ప్రసిద్ధ గ్రంథమైన "ఖత్మెనబువ్వత్ కామిల్" లో ఈ నూరు సూక్తులను సంకలనము చేసి యున్నారు. ఈ చిరు పుస్తకముకము నందు అందులోని నాలుగు ఆయత్‌లు మాత్రమే పేర్కొను చున్నాను.

### 1. ఖుర్‌ఆన్ : సూరతుల్ అహ్‌జాబ్ లోని 40వ సూక్తి.

**భావము:** (ఓ ముసల్మానులారా!) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ మీ పురుషులలో ఎవ్వరికీ తండ్రి కాడు. ఆయన అల్లాహ్ యొక్క గ్రంథము కలిగిన వారు (రసూల్) మరియు అల్లాహ్ సందేశహరులలో కెల్ల అంతిమ సందేశహరులు. మరియు అల్లాహ్ సమస్త విషయములు బాగుగా ఎరింగినవాడు.

ఈ సూక్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తరువాత ఏ ప్రవక్త కూడ రారు అనే విషయమును తెలియజేయు చున్నది. అల్లాహ్ ప్రవక్త

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు స్వయముగా పై సూక్తి వివరణను తెలిజేయుచు “నా తరువాత ఏ ప్రవక్తయు రారు” అని తెలిపి యున్నారు.

**హదీసు:** సయకూన ఫీ ఉమ్మతీ కిజ్జాబూన సలాసూన్. కుల్లుహుమ్ యజ్‌అము అన్నహూ నబియ్యు వ అన ఖాతమున్నబియ్యీన లా నబియ్య బఅ్‌దీ (తిర్మిజి, మాజాఅ లాతఖూముసాఅహ్)

**భావము:** నా ఉమ్మత్ (నా అనుచర సమాజములో) 30 మంది అసత్యవాదులు పుట్టెదరు. వీరిలో ప్రతి ఒక్కరు, తాను నబీ అని ఆసత్యపు ప్రకటన చేయుదురు. యదార్థ మేమనగా నేను ప్రవక్త లందరిలోను కడపటి వాడను. నా తరువాత ఒక్క ప్రవక్త కూడ రాడు.

పవిత్రమైన ఖుర్‌ఆన్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిపై అవతరింపబడిన దివ్య గ్రంథరాజము. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి కన్నను దీనిని అర్థము చేసుకొను వారెవరుందురు? కావున “ఖాతమున్నబియ్యీన్” కు సంబంధించిన వివరణ ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిదే నమ్మదగినది మరియు ఉన్నతమై యుండును.

## 2. ఖుర్‌ఆన్ : సూరయె అల్‌బఖరహ్ లోని 4వ సూక్తి.

**భావము :** నీపై (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిపై) అవతరించిన దానిపై (వహీ/ఖుర్‌ఆన్) మరియు నీకు పూర్వము గడచిన ప్రవక్తలపై అవతరించిన వానిపై కూడ విశ్వాసముంచెదరు. మరియు పరలోకాన్ని కూడ విశ్వసించెదరు.

ఈ సూక్తి ద్వారా కూడ “వహీ” ద్వారా అవతరించు అల్లాహ్ సందేశముల పరంపర అంతమై పోయినదని తేటతెల్లమగు చున్నది. ఇప్పుడు అకుంఠిత విశ్వాసి (మోమిన్) అగుటకు రెండు వహీలపై విశ్వాసముంచుట తప్పనిసరై యున్నది. అనగా ఖుర్‌ఆన్‌పై మరియు అంతకు పూర్వపు ప్రవక్తలపై అవతరింపబడిన వహీలను విశ్వసించుట తప్పనిసిరై యున్నది. ఉదాహరణకు: హజ్రత్ మూసా అలైహిస్సలామ్‌పై అవతరించిన తౌరాత్ గ్రంథము, హజ్రత్ దావూద్ అలైహిస్సలామ్‌పై అవతరించిన జబూర్ గ్రంథము, మరియు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్‌పై

అవతరించిన ఇన్‌జీల్ గ్రంథము, మరియు ఇతర పూర్వపు ప్రవక్తలపై అవతరింపబడిన దివ్య గ్రంథములు మరియు చిన్న పుస్తకములు.

పవిత్రమైన ఖుర్‌ఆన్‌లోని పై సూక్తిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత వహీ అవతరణకు సంబంధించి ఎటువంటి ప్రస్థావన కూడ లేదు. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత ఎవరైన ప్రవక్త వచ్చే అవకాశ ముండిన యెడల ఆ ప్రవక్త గారిపై అవతరించే వహీపై కూడ విశ్వాసము ప్రకటించుట తప్పనిసరి అని కూడ ఉండేది. అంతేకాక "మీవద్దకు ఒకవేళ మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు విచ్చేసిన, మీరు (అనగా పూర్వపు ప్రవక్తలు) తప్పనిసరిగా ఆయన (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి) పై విశ్వాసము ప్రకటించ వలయునని మరియు ఆయనకు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారికి) సంపూర్ణ సహాయమను అందించ వలయునని" పూర్వపు ప్రవక్తలచే ప్రమాణము తీసుకొన బడినట్లు ఇక్కడ కూడ ప్రస్తావింప బడియుండెడిది. కాని అటువంటి ప్రస్తావన ఏదియు ఇక్కడ రాలేదు.

## 3. ఖుర్‌ఆన్ : సూరతుల్ హజర్ లోని 9వ సూక్తి.

**భావము:** మేము మాత్రమే ఈ జిక్రను (ఖుర్‌ఆన్‌ను) అవతరింప జేసితిమి. మేమే దీనిని రక్షించెదము.

గౌరవనీయులైన ఖుర్‌ఆన్ వివరణ కర్తలు (రహిమహిమహుముల్లాహు అలైహిమ్) ఈ సూక్తిలోని "అజ్జిక్ర్" నకు అల్లాహ్ గ్రంథమైన పవిత్ర ఖుర్‌ఆన్ అని తెలిపి యున్నారు. ఇది (పవిత్ర ఖుర్‌ఆన్) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ధర్మశాస్త్రమునకు పునాది అయి యున్నది. మరికొందరు హసన్ బస్రీ వంటి గురువుల వద్ద "ఖుర్‌ఆన్ యొక్క పరిరక్షణ" అనగా "ఇస్లామ్ ధర్మశాస్త్ర పరిరక్షణ" అయి యున్నది. "ఇస్లామ్ ధర్మశాస్త్ర పరిరక్షణ" బాధ్యత అల్లాహు తఆలాయే స్వీకరించి యున్నాడు. ఈ ధర్మశాస్త్రములో హెచ్చు తగ్గులు మరియు మార్పులు చేర్పుల కొరకు దుష్టులు ప్రయత్నించినను, అందు వారు సాఫల్యమును

పొందలేరు. ఇస్లామ్ మరియు దీని ధర్మశాస్త్రము, ప్రళయము వరకు అన్నివిధముల మార్పులకు చేర్పులకు అతీతముగా, అల్లాహ్‌చే రక్షింప బడి యుండును. అటువంటప్పుడు అల్లాహ్ సందేశ అవతరణ ప్రకటనలు చేయుట అబద్ధము మరియు అర్థరహితమై యున్నది.

## 4. ఖుర్‌ఆన్ : సూరతుల్ మాయిదహ్ లోని 3వ సూక్తి.

**భావము:** ఈ రోజు నేను మీ ధర్మమును (సమగ్ర జీవన వ్యవస్థగా) పరిపూర్ణము చేసితిని. మీ కొరకు నా అనుగ్రహములను పూర్తి చేసితిని. మీ కొరకు ఇస్లామ్‌ను జీవన విధానముగా ఇష్టపడు చున్నాను.

ఈ సూక్తి యందు మహమ్మదీయ సమాజము యొక్క విశిష్టత ప్రకటింపబడి యున్నది. కావుననే ఒక యూదుడు హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజియల్లాహు అన్‌హూ) గారితో “ఓ అమీరుల్ ముఅ్‌మినీన్ ! మీ పవిత్రమైన ఖుర్‌ఆన్ గ్రంథములో ఒక సూక్తి కలదు. దానిని మీరు చదువు చున్నారు. ఒకవేళ ఆ సూక్తి మా యూదులపై అవతరించి యుండినచో, ఆ రోజున మేము పండుగ చేసుకొని యుండెడి వారము” అని పలికెను. అది విని హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజియల్లాహు అన్‌హూ) గారు ఆ సూక్తి ఏది? అని ప్రశ్నించిరి. దానికి సమాధానముగా ఆ యూదుడు, పై సూక్తిని తెలిపెను. తరువాత హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజియల్లాహు అన్‌హూ) గారు ఇట్లు జవాబిచ్చిరి:

**“ఖద్ అరఫ్నా జాలికల్ యౌమ వల్‌మకానల్లజీ నజలత్ ఫీహి అలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వ సల్లమ వహువ ఖాయిమున్ బి అరఫత యౌమల్ జుముఅతి”.** (బుఖారీ మరియు ముస్లిమ్)

**భావము:** మేము ఈ సూక్తి అవతరింపబడిన దినమును మరియు ప్రాంతమును బాగుగా ఎరుంగుదుము. ఈ సూక్తి మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిపై శుక్రవారము రోజున అరఫత్‌లో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు నిలబడి యుండి నప్పుడు అవతరించినది.

పై వివరణల ఉద్దేశ్య మేమనగా ఇస్లామ్ ధర్మము (జీవన విధానము) సంపూర్ణమై పోయిన ప్రకటన జరిగి పోయినది. ఇది మహమ్మదీయ సమాజపు ఒక ప్రత్యేకత. ఇటువంటి ప్రత్యేకత ఏ ఇతర ప్రవక్తల సమాజములకు లభించలేదని స్వయముగా దివ్య గ్రంథము గలవారు అనగా యూదులు మరియు క్రైస్తవులు అంగీకరించి యున్నారు. ఈ సూక్తి మూలమున ఇస్లామ్ చుట్టు నాలుగు గోడల ప్రహరీ కట్టబడినది. హుజూర్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఈ నాలుగు గోడలను సంరక్షించు బాధ్యత, తమ అనుచర సమాజమునకు (ముస్లిమ్‌లకు) అప్పగించిరి. ఈ నాలుగు గోడల లోపలకు ఎవరు కూడ జొరబడకుండ చూడ వలయునని శెలవిచ్చిరి. ఎవరు కూడ తన నివాస గృహమును, ఆ నాలుగు గోడలతో కలుపకుండ కాపాడు కొన వలయునని శాశించిరి. కావున 14వ శతాబ్దము నుండి ముస్లిమ్ సమాజము ఈ నాలుగు గోడలను రక్షించుకొనుచు వచ్చు చున్నది. ఈ నాలుగు గోడలకు ఎవరైన కన్నము వేయ ప్రయత్నించిన, అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసపు చోరుల యెడల అరోజులలో సహాబాలు పగ సాధించినట్లు, ముస్లిమ్ సమాజము పగసాధించ వలయును.

## 02. అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమును సమర్థించు ఆరు హదీసులు

హదీసు అనగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రవచనములు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అంతిమ ప్రవక్త అని పవిత్రమైన ఖుర్‌ఆన్ లోని అనేక సూక్తుల ద్వారా స్పష్టమగు చున్నది. అట్లే అనేక హదీసులలో స్వయముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తానే అంతిమ ప్రవక్త అనియు, తన తరువాత ఏ ప్రవక్త కూడ పుట్టబోరనియు, తెలిపి యున్నారు. అంతిమ ప్రవక్తత్వ విశ్వాసమును సమర్థించు హదీసులు 200 ఉన్నవి. వీటిని హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ షఫీ ఉస్మానీ రహ్మతుల్లాహి అలైహ్ గారు తమ గ్రంథము “ఖత్మెనబువ్వత్ కామిల్” లో సంకలనము కావించి యున్నారు. వానిలోని ఆరు హదీసులను ఈ చిరు పుస్తకము నందు పొందు పరచడమైనది.

## హదీసు – 1

అన్‌అబీహురైరహ్ రజియల్లాహు అన్న రసూలల్లాహి సల్లల్లాహు అలైహి వ సల్లమ్ ఖాల: "ఇన్నమసలీ వ మసలల్ అంబియాయి మిన్ ఖబ్లీ కమసలి రజులిన్ బనా బైతన్ ఫఅహ్సనహూ వ అజ్మలహూ ఇల్లా మౌజిఅ లబినతిన్ మిన్ జావియతిన్, ఫజఅలన్నాసు యతూఫూన బిహీ వ యత్‌జబూన లహూ వ యఖూలూన : హల్ లావుజిఅత్ హాజిహీ లబినతు, ఖాల: ఫనల్లబినతు వ అన ఖాతిమున్నబియ్యీన్."

**భావము:** హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు గారు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇట్లు ఉపదేశించిరని తెలియజేయు చున్నారు: నా యొక్క మరియు నాకన్న మునుపటి ప్రవక్తల యొక్క పోలిక ఈ విధముగా యున్నది. ఒకడు అత్యంత అందమైన భవనము నిర్మించెను. నిర్మాణ సమయమున భవనములోని ఒక మూలలో ఒక ఇటుక మాత్రపు ఖాళీ ప్రదేశము మిగిలి యుండెను. లోకులు (సేహితులు, తోటివారు, బంధువులు) అతనిచే నిర్మింపబడిన భవనమును చూచుటకు వచ్చిరి. నలువైపుల తిరిగి చూడ సాగిరి. భవనము యొక్క అందచందములను గురించి పొగడు చుండిరి. (ఆ సమయమున వారి దృష్టి భవనపు మూలలో నున్న ఖాళీ ప్రదేశముపై పడినది.) అప్పుడు వారు ఇట్లు చెప్పుకొన సాగిరి, "ఈ ఒక్క ఇటుక మాత్రపు ఖాళీ ప్రదేశము ఎందుకు విడిచి పెట్టబడి యున్నది?" తరువాత మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఆ విషయమును గూర్చి తెలిపిరి: నేను ఆ భవనము యొక్క మూల యున్న ఖాళీ ప్రదేశములోని ఇటుకను. మరియు నేను ప్రవక్తల పరంపరను అంతము చేయువాడిని."

## హదీసు – 2

అన్ అబీహాజిమిన్, ఖాల: ఖాఅద్‌తు అబాహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఖమ్‌స సినీన ఫసమిత్‌తుహూ యుహద్దిసు అనిన్నబియ్యి సల్లల్లాహు అలైహి వ సల్లమ్ ఖాల: కానత్ బనూఇస్రాయీల తసూసుహుముల్ అమ్బియావు, కుల్లమా హలక

నబియ్యున్ ఖలఫహూ నబియ్యున్ వ ఇన్నహూ లా నబియ్య బఅ్‌దీ, వ సయకూను ఖులఫావు ఫయక్సురూన్." (సహీహుల్ బుఖారీ, మాజకర అమ్‌బనీ ఇస్రాయీల ప్రకరణము, హదీసు నం. 3455)

**భావము:** హజ్రత్ అబూహాజిమ్ (రహ్మ.) గారు ఇట్లు తెలిపిరి: "నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అనుచరులైన హజ్రత్ అబూహురైరహ్ (రజి.) గారి సేవలో ఐదు (5) సంవత్సరములుంటిని. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ఈ హదీసును వివరించు చుండి నప్పుడు నేను వినియుంటిని. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇట్లు తెలిపిరి: బనీఇస్రాయీల్ (హజ్రత్ మూసా అలైహిస్సలామ్ గారి జాతి) యొక్క నేతృత్వము స్వయముగా వారి ప్రవక్తలే వహించిరి. ఒక ప్రవక్త పరమపదించి నప్పుడు మరొక ప్రవక్త వారి వారసుడగు చుండిరి. కాని నా తరువాత ఏ ప్రవక్త రాడు. కానీ అనేకులు ఖలీఫాలు ఉండెదరు.

## హదీసు - 3

అన్ ముస్అబిబ్‌నె సఅ్‌దీ అన్అబీహి, అన్న రసూలా ఖరజ ఇలా తబూక వస్తఖ్లఫ అలియ్యా ఫఖాల: అతల్లిఫునీ ఫిస్సిబ్యాని వన్నిసాయి? ఖాల: అలా తర్‌జా అన్ తకూన మిన్నీ బిమన్‌జిలతి హారూన మిమ్మూసా ఇల్లా అన్నహూ లైస నబియ్యుమ్ బఅ్‌దీ." (సహీహుల్ బుఖారీ, కితాబుల్ మఘాజీ, బాబ్ గజ్‌వయె తబూక్, హదీస్ నం. 4416)

**భావము:** హజ్రత్ ముస్అబిబ్‌నె సఅ్‌ద్ (రజి.) తన తండ్రిగారి పలుకులను ఇట్లు తెలియజేయు చున్నారు: "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఘజ్‌వయె తబూక్ (తబూక్ యుద్ధము) కొరకు మదీన నుండి బయలు దేరిరి. (మదీన సంరక్షణ కొరకు) హజ్రత్ అలీ (రజి.) గారిని తమ ప్రతినిధి మరియు బాధ్యులుగా నియమించిరి. అప్పుడు హజ్రత్ అలీ (రజి.) గారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారితో ఇట్లు విన్నవించు కొనిరి: ఓ అల్లాహ్ ప్రవక్తా! (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తమరు నన్ను స్త్రీలలోను పిల్లలలోను విడిచి పెట్టి వెళ్ళు చున్నారా? అని పలుకగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్

గారు ఇట్లు సెలవిచ్చిరి: ఓ అలీ (రజి.)! హజ్రత్ మూసా అలైహిస్సలామ్ పైగంబరుల వద్ద హజ్రత్ హారూన్ అలైహిస్సలామ్ గారికి గౌరవనీయ స్థానమెట్లుండెనో, అటువంటి స్థానము, విలువ, నా వద్ద మీకు ఉండుటకు మీరు ఇష్టపడరా? (హజ్రత్ హారూన్ అలైహిస్సలామ్ ప్రవక్తగా యుండిరి. కానీ మీరు ప్రవక్త కాదు, ఎందుకనగా,) నా తరువాత ఏ ఒక ప్రవక్త కూడా లేడు.

## హదీసు - 4

అన్ అనసిబ్ని మాలికిన్ ఖాల: ఖాల రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వ సల్లమ్: "ఇన్నర్రిసాలత వన్నుబువ్వత ఖదిన్ ఖతఅత్. ఫలారసూల బఅ్దీ వ లా నబియ్య" – ఖాల: "ఫషఖ్ఖ జాలిక అలన్నాసి." ఫఖాల: "లాకినిల్ ముబష్షిరాతు", ఫఖాలూ: యా రసూలల్లాహి వ మల్ ముబష్షిరాతు? ఖాల: "రుఅ్యల్ ముస్లిమి వ హియ జుజువుమ్ మిన్ అజ్ జాయిన్నుబువ్వహ్.' '(సననుత్తిర్మిజీ. అధ్యాయము జహబతున్నుబువ్వతి వ బఖియ్యతుల్ ముబష్షిరాత్, హదీసు నం. 2272)

**భావము:** హజ్రత్ అనస్‌బిన్ మాలిక్ (రజి.) ఇట్లు తెలియజేయు చున్నారు: "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ _గారు ఇట్లు శెలవిచ్చిరి: ప్రవక్తతా పరంపర నిస్సంకోచముగా అంతమై పోయినది. ఇప్పుడు నా తరువాత వార్తాహరుడు (నబీ) గాని, గ్రంథసహిత సందేశహరుడు (రసూల్) గాని లేడు." ఈ విషయము ప్రజలకు బాధాకరముగా తోచినది. అప్పుడు ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు ఇట్లు సెలవిచ్చిరి: "కాని దివ్యమైన శుభవార్తలు ఉండును." అప్పుడు అనయాయులు ఈ దివ్యమైన శుభ వార్తలు అనగా నేమి? అని విన్నవించు కొనిరి: అప్పుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ _గారు ఇట్లు సెలవిచ్చిరి: "దివ్యమైన శుభవార్తలు ముసల్మానుల శుభప్రదమైన కలలు. ఇవి కూడ ప్రవక్తత్వతా లక్షణము(అనుగ్రహము, మహత్యము) లలోని ఒక భాగము."

## హదీసు - 5

అన్‌అబీఉమామహ్ (రజి.) ఖాల: ఖాల రసూలుల్లాహి (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఫీ ఖుత్‌బతిహీ యౌమ హజ్జతల్ వదాయి: అయ్యుహన్నాసు ఇన్నహూ

లానబియ్య బఅ్‌దీ. వలా ఉమ్మత్ బఅ్‌దికుమ్, ఫఅ్‌బుదూ రబ్బకుమ్ వ సల్లూ ఖమ్‌సకుమ్ వసూమూ షహ్‌రకుమ్ వద్దూ జకాత అమ్‌వాలికుమ్ తయ్యిబతన్ బిహా అన్‌ఫుసకుమ్ వ అతీవూ ఉలాత ఉమూరికుమ్ తద్‌ఖులూ జన్నత రబ్బికుమ్ (అల్ ముఅ్‌జముల్ కబీర్ లిత్తిబ్రానీ. హదీస్ నం. 7535)

**భావము:** హజ్రత్ అబూఉమామహ్(రజి.) ఇట్లు తెలియజేయు చున్నారు: రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు హుజ్జత్‌వదాత్ సందర్భమున తమ ఉపన్యాసములో ఇట్లు శెలవిచ్చిరి: “ఓ ప్రజలారా! నా తరువాత ఏ ప్రవక్త కూడ లేరు. మరియు మీ తరువాత ఏ ధర్మసమాజము కూడ లేదు. కనుక మీ పోషించువానిని (అల్లాహ్‌ను) ప్రార్థించు చుండుము. ఐదు పూటలు నమాజ్ ఆచరించు చుండుము. రమజాన్ ఉపవాసములు పాటించు చుండుము. సంతోష పూరిత మనస్సుతో తమ సంపద నుండి ధర్మదానము (జకాత్) చేయు చుండుము. మరియు తమ ఖలీఫాలు మరియు పాలకుల ఆజ్ఞపాలన చేయు చుండుము. అట్లు చేసినచో మీరు మీ పోషకుని (అల్లాహ్) యొక్క స్వర్గములో ప్రవేశించెదరు.”

## హదీసు - 6

అన్ ఉఖ్‌బతబ్‌ని ఆమిర్ (రజి.) ఖాల, ఖాల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ “లౌకాన బఅ్‌దీ నబియ్యున్ లకాన ఉమరబ్నిల్ ఖత్తాబ్” (సుననుత్తిర్మిజీ. బాబ్‌మాజాఅఫ్ఫీమునాఖిబ్‌ఉమర్‌బినుల్ ఖత్తాబ్, హదీస్ నం. 2286)

**భావము:** హజ్రత్ ఉఖ్‌బ బిన్ ఆమిర్ (రజి.) గారి కథనమిట్లున్నది: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు హజ్రత్ ఉమర్ (రజి.) గారిని గురించి ఇట్లు శెలవిచ్చిరి: నా తరువాత ఎవరైన ప్రవక్త అగుట సంభవించిన హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి.) అయి యుండెడి వారు.

## 03. నేరస్థుడు తన నేరమును అంగీకరించు చున్నాడు

గడచిన పుటలలో ఖుర్‌ఆన్ సూక్తులు మరియు హదీసుల ఆధారముగా

ఇస్లామీయ ముఖ్య విశ్వాసములలో ఒకటైన "అంతిమ ప్రవక్తత్వము"ను గురించి వివరించడమైనది. ఇప్పుడు ఇస్లామ్‌ను కించపరచు నేరస్థసమాజమైన ఖాదియానీయుల వంచనలను మరియు దుర్భాషితములను వివరించెదను.

## 04. ఇస్లామ్ షైతానీయ మతము

అంతిమ ప్రవక్తత్వ విశ్వాసము ఇస్లామ్ యొక్క పునాది వంటిది. ఈ విశ్వాసము ప్రాతిపదికగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు అంతిమ ప్రవక్త, మరియు ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత దైవ సందేశపు (వహీ) పరంపర అంతమై పోయినది. ఎందువలననగా, ప్రవక్త మరియు దైవసందేశము – ఒక దానితో ఇంకొకటి ముడిపడి యుండును. కావున ప్రవక్త లేకుండ దైవసందేశపు పరంపర సాధ్యము కాదు. ఖాదియానీయులు అంతిమ ప్రవక్తత్వమును విశ్వసించరు. కాబట్టి దైవసందేశ పరంపర ఆగిపోయినదని ఇస్లామ్ చెప్పుచుండుటచే, ఇస్లామ్‌ను షైతానీ మతమని ఖాదియానీయులు తీర్మానించిరి. ఇందుకు సంబంధించి మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ ఇట్లు తెలియ జేయు చున్నాడు:

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తరువాత అల్లాహ్ సందేశ ద్వారములు శాశ్వితముగా మూసివేయబడినవని మరియు ప్రళయము వరకు దీని ఆశ లేదనే విశ్వాసము మిక్కిలి మూర్ఖమైనది మరియు అసత్యమైనది. ఇటు వంటి మతము మతమేనా? అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెప్పుచున్నాను: "ఈ కాలములో ఈ మతము యెడల నాకన్నను అసమ్మతీయుడు మరొకడుండ జాలడు. ఇటువంటి మతమును నేను రహ్మాన్ మతము కాదు, "షైతానీ మతమని" పేర్కొను చున్నాను. (రూహానీ ఖజాయిన్, సంపుటము 21, పుట. 353)

## 05. మిర్జా ఖాదియానీ లేని ఇస్లామ్ నిర్జీవమైనది

ఇస్లామ్ బోధనలకు కేంద్రము, పరిధి, సమస్తము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి యొక్క దివ్యమైన పవిత్ర వ్యక్తిత్వము. మరియు ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి మహత్వపూర్వక నామము మూలముగా

ఇస్లామీయ జీవనగతి, వేడి, పౌరుషత్వము మొదలగునవన్నియు మనగలుగు చున్నవి. ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి యొక్క పవిత్ర ప్రస్థావన లేకుండ ఇస్లామే కాదుకదా మానవత్వపు భావన కూడ అసంభవము. కానీ ఖాదియానీయుల మార్గభ్రష్టత్వము మరియు కుసంస్కారమును చూడండి, ఇతని అనుయాయుల దృష్టిలో "మిర్జా ఖాదియానీ యొక్క దరిద్రమయ ప్రస్తావన లేకుండా ఇస్లామ్ అసంపూర్తి" అట. వీరు ఇస్లామ్ వంటి ఏకైక తేజోమయ జీవన విధానమును (ఇస్లామ్ మతమును) (అల్లాహ్ నన్ను రక్షించుగాక) "నిర్జీవ మతమని" భావించు చున్నారు. ఈ విషయమునకు సంబంధించి ఖాదియానీ వార్తా పత్రిక "అల్‌ఫజ్‌లె ఖాదియాన్" యొక్క వివరణ ఇట్లున్నది:

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అనగా మిర్జా ఖాదియానీ) జీవిత కాలములో, మౌల్వీ ముహమ్మద్ అలీ సాహిబ్ మరియు ఖాజా కమాలుద్దీన్ సాహిబ్ గారుల సలహా ప్రకారము 1905లో "అక్బారె వతన్" అను ఖాదియానీయుల ఆంగ్ల భాషా మాస పత్రిక సంపాదకులు, "రివ్యూ ఆఫ్ రెలిజియన్స్" యొక్క ప్రతులను విదేశములకు పంపుట కొరకు, మూల ధనమును (ఫండ్ లేదా చందా) ను ఆరంభించిరి. కానీ అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) ప్రస్తావన ఉండకూడదను నియమ ముంచిరి. అది తెలిసిన మిర్జా ఖాదియానీ "నన్ను విడిచి పెట్టి నిర్జీవ ఇస్లామ్‌ను ప్రస్తావించెదరా" అని పై నియమమును రద్దు పరచెను. అది తెలిసిన సంపాదకులు, పై చందాను రద్దు పరచు చున్నట్లు ప్రకటించిరి. (పత్రికఅల్‌ఫైజెఖాదియాన్,19-10-1928)

# రెండవ కాండము

# అల్లాహు తఆలాను కించపరచుట

## 01. నేను అల్లాహ్‌ను : మిర్జాగులామ్ ఖాదియానీ ప్రకటన

మిర్జా గులామ్ ఖాదియానీ తన కలలు లేక దివ్యశక్తి (కష్ఫ్) ప్రాతిపదికగా ఇటువంటి ప్రకటనలు చేయుచుండును. కలలో ఏదైనా కనపడ వచ్చును. కానీ దానిని నిజమని భావించుట తెలివి తక్కువ తనమును సూచించును. సాధారణ మానవుని కల ప్రామాణికము కాదు. క్రింద తెలియ పరచిన మిర్జా రచనలను పరిశీలించిన చదువరులు, మిర్జా ఖాదియానీ తన కలలు మరియు దివ్యశక్తుల ఆధారమున ఎటువంటి ప్రకటనలు చేసెనో తెలుసుకొన గలరు. అతడు తనకు అల్లాహ్ అధికారమున్నట్లు ప్రకటించు కొనుటయేగాక, స్వయముగా తానే అల్లాహ్ అని ప్రకటించుకొను చున్నాడు.

**01.** తాను అల్లాహ్ అని ఒకచోట ఇట్లు ప్రకటించుకొను చున్నాడు:

"వరఅయ్‌తనీ ఫిల్‌మనామి ఐనుల్లాహి వ తయఖ్ఖనత్ ఇన్ననీహువ."

**భావము:** "నేను (మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ) స్వయముగా అల్లాహ్‌ను" అని కలలో చూచితిని. (రూహానీ ఖజాయిన్ గ్రంథము, సంపుటము 5, పుట. 564)

**02.** ఒకచోట తన షైతానీ పరమ దార్శనికత (కష్ఫ్) ను ఇట్లు వివరించు చున్నాడు:

"నేను నాయొక్క (ఒక) పరమ దార్శనికతలో, నేనే స్వయముగా అల్లాహ్" అని దర్శించితిని. మరియు నేను అతనే (అల్లాహ్) అని నిశ్చయించు కొంటిని. (రూహానీ ఖజాయిన్, సంపుటము 13, పుట. 103)

**03**. ఒకచోట తనకు అల్లాహ్ అధికారములు మరియు లక్షణములున్నట్లు ఈ విధముగా ప్రకటించుకొను చున్నాడు:

"ఇన్నమా అమరక ఇజా అరత్త షయ్‌అన్ తఖూల లహూ ఫయకూన్"

**భావము:** (మిర్జా ఇట్లు వివరించు చున్నాడు) అల్లాహ్ నాకు ఇట్లు శెలవిచ్చెను: "ఓ

మిర్జా! ఒక వేళ నీవు ఏదైన విషయమును గురించి అనుకొన్నచో దానిని గురించి 'అయిపో' అని చెప్పుము. అది అయిపోవును."(తజ్‌కిరహ్ గ్రంథము, పుట, 204, ఫుట్‌నోట్)

**నోట్:** చింతించదగిన విషయమేమనగా మిర్జా ఇన్ని నేరపూరిత చాటింపుల ప్రకారము అన్ని అధికారములు శక్తులు కలవాడై కూడ (తాను కోరిన స్త్రీ) ముహమ్మదీ బేగమ్‌ను పెండ్లి చేసుకోలేక పోయెను. "ఒకవైపు ప్రేమ" లో ఓడిపోయి యావజ్జీవితము ఈ బాధతోటే పరలోక గతుడైనాడు.

## 02. అల్లాహు తఆలా యెడల తీవ్ర తప్పిదము

పవిత్రమైన ఖుర్‌ఆన్ యొక్క అనేక పవిత్ర సూక్తులలో అల్లాహు తఆలా యొక్క గుణ లక్షణముల గురించి కలిగియుండ వలసిన విశ్వాసములు వివరించబడి యున్నవి. సూరయె ఇఖ్లాస్‌లో అల్లాహు తఆలా తౌహీద్ (అల్లాహ్ ఏకత్వము) విశ్వాసమును గురించి వివరించి యున్నాడు. అల్లాహ్ ఒక్కడే అని, ఒంటరివాడు అని, ఉనికి మరియు నిరంతరతలో అతనికి ఇతరుల సహాయ సహకారములు అర్థించు అవసరము లేదనియు తెలిపి యున్నాడు. ఇతరుల సహాయము అవసరమైనవాడు "అల్లాహ్" ఎలా అవుతాడు? కానీ అల్లాహు తఆలా పట్ల ఖాదియానీల విశ్వాసములు, పై ఖుర్‌ఆన్ సూక్తులకు విరుద్ధముగా యున్నవి. మిర్జా గులామ్ ఖాదియానీ నోటి దురుసు తనము కలవాడై యుండెను. కాబట్టి అతని కలము కూడ అల్లాహ్‌ను తూలనాడినది. అల్లాహు తఆలాను గురించి ఖాదియానీల మార్గభ్రష్ట సహిత నేరపూరిత విశ్వాసములను పరికించండి:

మిర్జా ఖాదియానీ తనను అల్లాహ్ "కుమారా" అని సంబోధించెనని మరియు (అల్లాహ్ శరణు/నవూజుబిల్లాహ్) "తన సంతానమని" చెప్పెననియు చెప్పు చున్నాడు. ఖాదియానీ పలుకులు:

**1.** అన్‌త మిన్నీ బమన్‌జిలతి వలదీ.

**భావము:** ఓ మిర్జా! నీవు నా నుండి (అనగా జనించెనని భావము) నీవు నా కుమారునితో సమానము.

**2.** అన్‌త మిన్నీ బమన్‌జిలతి ఓలాదీ.

**భావము:** ఓ మిర్జా ! నీవు నా నుండి (జనించెనని భావము) నీవు నా సంతానముతో సమానము.

**3.** ఖాతిబ్నియల్లాహు బిఖౌలిహీ అస్మత్ యా వలదీ.

**భావము:** అల్లాహ్ నన్ను సంబోధించి ఇట్లు చెప్పెను: "ఓ నా కుమారా! విను." (అల్బుషరీ, మొదటి సంపుటము, పుట 49)

**04.** ఒక ఖాదియానీ ఇట్లు చెప్పు చున్నాడు: "హజ్రత్ మసీహ్ మౌవూద్" (మిర్జా ఖాదియానీ తన కొరకు ఎంచుకొన్న బిరుదు) ఒక సందర్భమున తన పరిస్థితి ఈ విధముగా అయ్యెనని చెప్పెను: ఒకసారి తనపై దివ్య శక్తి (పరమ దార్శనికతా స్థితి, కష్ఫ్) ఆవరించి నప్పుడు తన్నుతాను స్త్రీ గా భావించెను. అప్పుడు అల్లాహ్ తన పుంసత్వమును వ్యక్తపరచెను. (అర్థము చేసుకొనువారికి ఒక సంజ్ఞ మాత్రము చాలును) (ట్రాక్ట్ నం. 34, ఇస్లామీ ఖుర్బానీ, పుట.12, గ్రంథకర్త ఖాజీయార్ ముహమ్మద్)

## 03. అల్లాహు తఆలా యొక్క కార్య నిమగ్నత అతని దాసుల (సృష్టిజాలపు) నిమగ్నతతో పోలియుండునా?

దాసుల (సృష్టిజాలపు) కార్య నిమగ్నత మరియు సృష్టిని పోషించువాడైన "రబ్" (అల్లాహ్) యొక్క కార్య నిమగ్నత ఒకేలాంటిదైన దాసులకును మరియు రబ్‌కును భేదమేముండును. నమాజ్, ఉపవాసము (రోజహ్) అనునవి తనను ఆరాధించుటకు గాను అల్లాహ్ తన దాసులకు విధిగావించిన కొన్ని విధానములు. అందుకు విరుద్ధముగా ఒకవేళ స్వయముగా అల్లాహ్‌యే నమాజ్ ఆచరించుట, ఉపవాస ముండుట, ఉపవాసమును విరమించుట, చేయబూనిన ఆరాధించువానికి మరియు ఆరాధింప బడువానికి మధ్య వ్యత్యాసము తొలగిపోవును కదా? కానీ ఇస్లామ్ ధిక్కార నేరస్థులయిన ఖాదియానీయులు, ఈ తెగ స్థాపకుడు మరియు నాయకుడైన మిర్జా గులామ్ ఖాదియానీ తీవ్ర నేర పూరిత రీతిలో ఆరాధన సేవన చర్యలను ఆరాధ్యుడైన అల్లాహ్‌కు కూడ అంటగట్టు చున్నాడు. షైతాన్ ప్రేరిత మనోభావముల ప్రాతిపదికగా ఇట్లు చెప్పు చున్నాడు: "అల్లాహు తఆలా మిర్జా తో ఇట్లు పలికెను- నేను నమాజ్ చేయుదును, మరియు ఉపవాస ముండుదును. మేల్కొనెదను, నిద్రపోయెదను." (అల్ బుష్రా సంపుటము 2 పుట79)

# మూడవ కాండము

## మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ను మరియు ఇతర ప్రవక్తలను తూలనాడుట

### 01. ఖాదియానీల విశ్వాసము : ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత కూడ వేలాది ప్రవక్తలు జన్మించ వచ్చును.

ఖుర్‌ఆన్ మరియు హదీసుల మార్గదర్శకతల వెలుగులో విధాన బేధముల వైవిధ్యములున్నను, ముస్లిము లందరి ఏకైక సాధారణ విశ్వాస మేమనగా మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత ప్రవక్త లెవ్వరును అవతరించరు, మరెవ్వరు కూడ ప్రవక్తలు కాలేరు. మరియు అల్లాహ్ చేత ఎవ్వరు కూడ ప్రవక్తగా నియమింప బడడు. దీనికి విరుద్ధముగా ఖాదియానీ విశ్వాసము ధర్మమార్గ భ్రష్టమై యున్నది. ఖాదియానీల ప్రకారము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి తరువాత కూడ ఒకరేమిటి, వేలాది ప్రవక్తలు రావచ్చును.

ఈ పరంపరలో మిర్జా ఖాదియానీ కుమారుడు మరియు రెండవ వారసుడు అయిన మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ యొక్క నేర పూరిత కథనమును పరికించండి: **1.** నా మెడకు రెండు వైపుల కత్తులుంచి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత ఏ ప్రవక్త కూడ రాడని ఎవరైన నన్ను చెప్పమని అడిగిన, నేను అట్లు అడిగిన వానిని “నీవు అబద్ధము చెప్పు చున్నావు. నీవు అబద్ధము లాడు వాడివి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత కూడ ప్రవక్తలు రావచ్చును. తప్పనిసరిగా రావచ్చును” అని చెప్పెదను. (అన్వారె ఖిలాఫత్, పుట 65)

**2.** అల్లాహ్ యొక్క భాండాగారములు (ఖజానే) అంతరించినవని వారు అనుకొన్నారు. అల్లాహ్ యొక్క శక్తిని అర్థము చేసుకోలేని కారణమున వారు ఇట్లు భావించినారు. అట్లుగాని యెడల ఒక ప్రవక్త ఏమి? వేల ప్రవక్తలు వచ్చెదరని నేను చెప్పుచున్నాను.

**3.** మా యొక్క అచంచల విశ్వాసమేమనగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ధర్మసమాజము (ఉమ్మత్) యొక్క ప్రక్షాళన మరియు జీర్ణోద్ధరణ కొరకు ప్రతి అవసర సమయమున అల్లాహు తఆలా తన ప్రవక్తలను పంపుచూ ఉండును. (ఖాదియానీ అఖ్‌బార్ అల్ ఫజ్‌లె ఖాదియాన్, 12 మే, 1925)

ఖాదియానీ తెగ యొక్క రెండవ నాయకుడు మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ గొప్ప ఠీవితో “ఒకరేమిటి, వేల సంఖ్యలో ప్రవక్తలు రావచ్చును”అని అన్నందున, అతనిని ఇట్లు ప్రశ్నించిరి: మిర్జా ఖాదియానీని మాత్రమే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత ప్రవక్తగా ఎందుకు ఒప్పుకొన వలయును? మిర్జా ఖాదియానీ తెగలోను మరియు ఇతరులును ప్రవక్త పదవి పొందినట్లు ప్రకటించు కొనిరి. అటువంటి వారిని కూడ ప్రవక్తలని ఎందుకు ఒప్పుకొన కూడదు? ఇందుకు సమాధానముగా బషీరుద్దీన్ ఇట్లు పలికెను:

**4.** హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి తరువాత ఒకేఒక ప్రవక్త వచ్చునట తప్పునిసరియై యున్నది. అనేకమంది ప్రవక్తలుగా వచ్చుట అల్లాహు తఆలా యొక్క అనేక ఆశయములు మరియు ఉద్దేశ్యములలో ఆటంకము కలుగ జేయును. (తష్‌హీజుల్ ఇజ్‌హాన్, ఆగష్టు, 1917)

ఇచ్చుట ప్రశ్న అల్లాహు తఆలా యొక్క ఆశయములలో ఆటంకము కలుగు ననునది కాదు, ఇతర సమకాలీనులు తాము ప్రవక్తలని ప్రకటించుటచే మిర్జా ఖాదియానీ యొక్క తప్పుడు ప్రవక్తత్వతకు విఘాతము కలుగును. కనుక ఈ అసత్యకారుడు మరియు కుసంస్కారి ఏ విధముగానైతే తన తరువాత ఇతర ప్రవక్తలు వచ్చిన తన ప్రాభవమునకు ఆటంకము కలుగునో, అటులనే ఇంకను అంతకన్నా ఎక్కువగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తరువాత మిర్జా ఖాదియానీ ప్రవక్తత యొక్క చాటింపు ఇస్లామ్‌లో అల్లకల్లోలము, ఆటంకము కలుగజేయునని అతడు ఆలోచించ వలసినది. ఇటువంటి చాటింపు ద్వారా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి అంతిమ ప్రవక్తత్వ గౌరవ మర్యాదలకు భంగము కలుగును. అంతేగాక ఖాదియానీ తెగ మిర్జా ఖాదియానీని ఖచ్చితముగా అంతిమ ప్రవక్త అని నమ్ముచున్నదని తెలియ వచ్చు చున్నది. కాబట్టి మిర్జా ఖాదియానీ ఇట్లు చెప్పుచున్నాడు:

"ఒక సర్వోత్కృష్ణ ప్రవక్త (మిర్జా) ను నిరాకరించిన వారు నాశనమైరి. నన్ను గుర్తించిన వారు ప్రసన్నులైరి. అల్లాహ్ మార్గములలో కెల్ల నేను అంతిమ మార్గమును. ఆయనగారి అన్ని జ్యోతులలో అంతిమ జ్యోతిని నేను. నన్ను త్యజించువాడు దురదృష్టుడు. ఎందువలన ననగా నేను వినా సమస్తము అంధకార మయము." (రూహానీ ఖజాయిన్, సంపుటము 19, పుట 61)

## 02. మిర్జా ఖాదియానీ తన్ను తాను ప్రవక్త అని చాటుకొనుట

ఖాదియానీ తెగ నిస్సిగ్గుతో తమ అసలైన విశ్వాసమును దాచియుంచి, "మేము మిర్జా ఖాదియానీని ప్రవక్త అని విశ్వసించము, కానీ ఆయనను మసీహ్ మౌవూద్ అని విశ్వసించు చున్నాము" అని చెప్పుదురు. ఇంకొకసారి "ఆయన ప్రవక్తత యొక్క చాటింపు చేయనేలేదు" అని చెప్పుదురు. మరియు సాధారణ విశ్వాసుల (ముసల్మానుల) ను ఖాదియానీయత వైపు పిలుచు నప్పుడు వారితో "మేము మిర్జాను 'ఇమామ్'గా అంగీకరించు చున్నాము" అని చెప్పుదురు. కారణ మేమన, మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీని ఒక ప్రవక్తగా చూపి, అతని ప్రవక్తతను అంగీకరించమని పిలుపునిచ్చు ధైర్యము ఖాదియానీలకు లేదు. "ఏ గాలికి ఆ తెరచాప" సామెతగా ఒకసారి అతడు 'ధర్మనవనీకరణ కర్త (ముజద్దద్)' అనియు ఇంకొకమారు 'ధర్మపథదర్శకుడు (మహ్దీ)' అని, మరొకమారు 'మహ్దీ మౌవూద్' అని పలికెదరు. ఇక్కడ ఒక అత్యవసర వివరణ ఇవ్వవలసి యున్నది. కొందరు ఖాదియానీలు "మిర్జా తాను ప్రవక్త అని ప్రకటించనేలేదు" అని చెప్పుదురు. ఇటువంటి వ్రాతలు అన్నియు మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్‌వి అని, నిందలన్నీ బషీరుద్దీన్ మహ్మూద్ పైననే మోపి, మిర్జాను నిరపరాధి అని నిరూపించు నేరపూరిత ప్రయత్నములు చేయుచున్నారు.

యదార్థమే మనగా, మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ 1901వ సంవత్సరములో తాను ప్రవక్త అని చాటుకున్నాడు. ఒక క్రొత్త మతము యొక్క పునాది వేసి, ఒక ప్రత్యేక ధార్మిక విధానమును (షరియత్‌ను) ప్రకటించినాడు. పడమటి ఆకాశము (బ్రిటన్ మరియు అమెరికా) నుండి కుట్రతో కూడిన మార్గదర్శకములను, అల్లాహ్ సందేశము (వహీ) అని పవిత్రమైన ఖుర్‌ఆన్‌తో సమాన హోదా కల్పించినాడు. మహమ్మదీయ ప్రవక్తత (నబువ్వతె ముహమ్మదీ)

కు వ్యతిరేకముగా తిరుగుబాటు బావుటాను ఎగురవేసినాడు. ఈ విషయమునకు సంబంధించి మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ యొక్క వ్రాతలు అత్యంత విపులముగా నున్నవి. మిర్జా యొక్క ప్రవక్తత (నబువ్వత్) చాటింపును విశదపరచే వ్రాతలు పేర్కొనక మునుపు ఒక ఖాదియానీ యొక్క వ్రాతలు పరికించండి:

"హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా) యొక్క కాలములో నేను నా గ్రంథము "అన్వారుల్లాహ్"లో ఒక ప్రశ్నకు సమాధానముగా ఇట్లు వ్రాసితిని: 'ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి యొక్క సద్వచనము(హదీసె సహీహ్) ల ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా), హజ్రత్ మూసా అలైహిస్సలామ్, హజ్రత్ ఈసా అలైహిస్సలామ్, హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి వలె నిజమైన ప్రవక్త. అయితే మునుపటి ప్రవక్తలలో కొందరు ఎట్లు క్రొత్త ధర్మశాస్త్రమును కలిగి యుండలేదో, అట్లే మసీహ్ మౌవూద్ కూడ క్రొత్త ధర్మశాస్త్రమును కలిగిన ప్రవక్త కాదు."

నా యొక్క ఆ గ్రంథమును చదివి హజ్రత్ మసీహ్ మౌవూద్ ఇట్లు చెప్పిరి: "మీరు నా తరపున హైదర్‌ఆబాద్, దక్కన్‌లో ప్రచార బాధ్యతను నెరవేర్చిరి." (అల్‌ఫజ్‌ల్ పత్రిక, ఖాదియాన్ 19 సెప్టంబరు, 1915, ఖాదియానీ మజ్‌హబ్‌కా ఇల్మీ ముహసిబహ్, పుట. 24, కర్త: ప్రొఫెసర్ ఇల్‌యాస్ బర్నీ)

ఇటులనే మిర్జా ఖాదియానీ కుమారుడు మిర్జా బషీరుద్దీన్ కూడ చెప్పు చున్నాడు: ఇస్లామీ షరీఅత్ "ప్రవక్త" యొక్క అర్థమును ఏమి చెప్పుచున్నదో, దాని ప్రకారము హజ్రత్ మిర్జా ఖాదియానీ సాహిబ్ అసత్య ప్రవక్త కాదు. నిజమైన ప్రవక్త." (హఖీఖతున్నబువ్వత్, పుట 174, ఇల్మీముహాసిబహ్ నుండి గ్రహీతము)

ప్రవక్తత్వపు చాటింపునకు సంబంధించి మిర్జా ఖాదియానీ యొక్క అమర్యాదకర వ్రాతలను పరిశీలించండి:

**1.** "నా వాదన ఏమనగా, నేను వార్తాహరుడను, మరియు ప్రవక్తను." (బదర్ పత్రిక, ఖాదియాన్ 5 మార్చి, 1908)

**2.** "సత్యవంతుడైన అల్లాహ్, ఖాదియాన్‌లో తన ప్రవక్తను పంపినాడు." (రూహానీ ఖజాయిన్, 132/18)

**3.** "నేను క్రొత్త ప్రవక్తను కాను, ముందు కూడ క్రొత్త ప్రవక్తలు వచ్చి యుండిరి. వారిని మీరు సత్యసంధులుగా ఎంచుచున్నారు." (అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 15, జూలై, 1930)

**4.** "ఎవరి చేతులలో నా ప్రాణమున్నదో, అట్టి అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెప్పు చున్నాను, అతడే నన్ను పంపెను, మరియు అతడే నాకు ప్రవక్త (నబి) అను నామకరణము గావించెను. మరియు అతడే నాకు మసీహ్ మౌవూద్ అని పిలిచెను. అతడే నన్ను ధృవీకరించుటకు మూడు లక్షలకు పైగా చిహ్నములు వ్యక్త పరచెను. (రూహానీ ఖజాయిన్, సంపుటి 22 పుట 503)

**5.** ఎవడైతే నిన్ను అనుకరించడో, నీ సమూహములో చేరడో, నీకు (మిర్జా ఖాదియానీకి) వ్యతిరేకముగా యుండునో, అతడు అల్లాహ్ మరియు ప్రవక్తకు అవిధేయుడై నరకమును పొందువాడగును. (తజ్‌కిరయె మజ్‌మూఅయెఇల్హావకాత్, పుట 168)

**6.** నేను అతని తరపున ప్రవక్తనని నిరూపించుటకు గాను అల్లాహు తఆలా ఎన్ని చిహ్నములు చూపెట్టె ననగా, వాటిని వెయ్యి ప్రవక్తలపై పంపకము చేసినను, వాటి ద్వారా వారి ప్రవక్తత రూఢి యగును. మనుష్యులలో షైతానులైన వారు అంగీకరించరు. (రూహానీ ఖజాయిన్, సంపుటి. 23పుట 332)

పై వాటి మూలముగా మిర్జా తనను తాను ప్రవక్త అని ప్రకటించు కొనెనని తేటతెల్లమగు చున్నది. కానీ ఖాదియానీ వ్యక్తులు, మిర్జా ఖాదియానీకు ఒక్క మసీహ్ మౌవూద్ అని మాత్రము చెప్పి అసలు సత్యమును దాచు చున్నారని తేటతెల్లమగు చున్నది.

## 03. రసూల్ (స అ స ) గారి పట్ల హద్దులు మీరిన ధిక్కారములు

మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి గౌరవ మర్యాదల యెడ తృణీకార భావమన్నది ఒక సాధారణ విశ్వాసి (ముస్లిమ్) యొక్క విశ్వాసము మరియు ప్రేమాభిమానముల దృష్టిలో ఎన్నడును సహించలేనంతటి అత్యంత హేయమైన నేరము. మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) యొక్క ప్రవక్తతను గౌరవించుట, మతము మరియు విశ్వాసము యొక్క పునాది వంటిది. దీని

వినా, విశ్వాసము (ఈమాన్), ఇస్లామ్ యొక్క భావన అపరిపక్వమైన దగును. ఒకరి మనస్సులో మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి యొక్క ప్రవక్తత యెడల శత్రుత్వముండి, అతడు పరిపూర్ణ విశ్వాసి (మోమిన్) అగుట అసంభవము. పవిత్రులైన మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తనపై దండెత్తు పెద్ద శత్రువులను దుర్భాషలను మన్నించిరి. కాని తన ప్రవక్తతపై ఎవడైన అసంబద్ధముగా నోరు విప్పి తన ప్రవక్త హోదాపై దండెత్తు దుస్సాహసము చేసిన వారికి మరణ దండన విధించిరి. హజ్రత్ అలీ (రజి) గారు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి దివ్య వాక్కులను ఇట్లు తెలియజేయు చున్నారు:

"ప్రవక్తలను తిట్టు వారిని శిరచ్ఛేదము గావింపుము. మరియు నా సహాబాలను తిట్టువారిని కొరడాతో కొట్టుము."(కన్‌జుల్ అమ్మాల్, పుట 531)

కత్‌బ్ బిన్ అష్రఫ్, అబూరాఫెత్, బనీఖుత్మ యొక్క స్త్రీని మరియు ఇటువంటి మరి కొందరు ప్రవక్తతకు సంబంధించిన నేరస్థులను నరకముపాలు చేసిరి. అల్లామ ఇబ్నె తీమియ ఇట్లు వ్రాయు చున్నారు:

"ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ను తిట్టుట, ఇస్లామ్ నుండి ముఖము చాటు చేసుకొనుట, అనగా ఇస్లామ్‌ను ధిక్కరించుట కన్నా అత్యంత నీచమైనది. ఎవడైన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి గౌరవమును నిజముగా లేక గేళి చేయు సరళిలో గానీ హీనపరచిన అతడు ధర్మధిక్కారి (కాఫిర్) అగును."

సాధారణ ముసల్మానులు, ధర్మపెద్దలు, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి సహాబాలు, మరియు ప్రవక్త లందరిని మిర్జా గులామ్ ఖాదియానీ మరియు అతని అనుయాయులు కించపరచిరి. వీరి నేర ప్రవృత్తిగల కలముల దాడి నుండి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి యొక్క దివ్య వ్యక్తిత్వము కూడ రక్షింపబడి యుండలేదు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని ఇట్లు అగౌరవ పరచిన మరియు ఇటువంటి నోటిదురుసుగల మిర్జా ఖాదియానీని, ఖాదియానీయులు అనుసరించు చున్నారు. గురువుల విశ్వాసములే శిష్యుల విశ్వాసములు. మిర్జా ఖాదియానీ యొక్క కొన్ని, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఎడల అగౌరవ సూచక నిదర్శనములను పరికించండి:

**1.** ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు మరియు వారి సహాబాలు, క్రైస్తవుల చేతి జున్ను తినుచుండెడివారు. అందులో పంది కొవ్వు కలిసి ఉండెడిది. (అల్ ఫజ్‌లె ఖాదియాన్ పత్రిక, 22, ఫిబ్రవరి, 1924; "సుబూత్ హాజిర్ హై" గ్రంథము నుండి గ్రహీతము, పుట 141, ముహమ్మద్ మతీన్ ఖాలిద్ విరచితము)

**2.** ప్రతి వ్యక్తి యొక్క స్థానము అభివృద్ధి చెందుతుందనియు, మరియు పెద్ద పెద్ద స్థానములు పొందగల రనియు, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) కన్న ఇంకను పెరగ గలరనియు అందరు ఎరుగుదురు. (అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 17-7-1922 "సుబూత్ హాజిర్ హై" గ్రంథము నుండి గ్రహీతము, పుట 141, ముహమ్మద్ మతీన్ ఖాలిద్ విరచితము)

**3.** మిర్జా యొక్క ఆత్మ తత్వము ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారికన్న బలవత్తరమైనది, సంపూర్ణమైనది మరియు శక్తివంతమైనది. (కలిమతుల్‌ఫజ్ల్, పుట 147)

**4.** ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ద్వారా మతవ్యాప్తి పూర్తి కాకుండినది. నేను దీనిని పూర్తి చేసితిని. (రూహానీ ఖజాయిన్ వాక్యముల సారాంశము, సంపుటి 17, పుట 177)

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారియొక్క శీలము మరియు గౌరవ స్థాయి, స్థానముల పట్ల ఇంతటి ప్రగాఢ ఛీత్కారములు మిర్జా ఖాదియానీ ప్రకటించిన తరువాత కూడ మీ యొక్క (పాఠకుల) బుద్ధి వివేకములలో మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ మరియు అతని అనుయాయులు అయిన ఖాదియానీలు "ముసల్మానులు" గా ఎంచబడుటకు అర్హత పొందియున్నారా? మీరే స్వయముగా తీర్మానించుకొన గలరు.

## 04. మిర్జా గులామ్ ఖాదియానీ తానే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) అని ప్రకటించు కొనుట

భూతలముపై ఎందరో దుష్టులు ఆజన్మ దురదృష్టులు గతించిరి. వారు హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి అంతిమ ప్రవక్తత్వము పై తిరుగుబాటు చేయుచు స్వయంకల్పిత ప్రవక్తతను చాటు కొన్నారు. అటువంటి

అసత్య ప్రవక్తతతను చాటుకొన్న వారందరిలో గులామ్ అహ్మద్ ఖాదియానీ వంటి హేయకరమైన ధైర్యము, ప్రగాఢ దుష్కృత్యము ఎవడు కూడ చేయలేదు. అంతటి దురదృష్టము ఒక్క మిర్జా ఖాదియానీకే దక్కినది.

మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ధర్మసమాజపు అధిక భాగము మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీని ఒక అసత్య ప్రవక్తతను చాటుకొను వానిగా మాత్రమే ఎరుగు చున్నది, గుర్తించు చున్నది. కానీ మిర్జా ఒక అసత్య ప్రవక్తతను మాత్రమే చాటుకొనువాడు కాదు, ఆపై అతడు మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి "రెండు అవతరణల" మార్గభ్రష్టకర సిద్ధాంతమును సృష్టించెను. దీని సారాంశ మేమనగా, హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు ఒకమారు క్రీస్తు శకము ఆరవ శతాబ్దములో మక్కాలో "అబ్దుల్లాహ్ కుమారుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) రూపములో ప్రవక్తగా పంపబడిరి. రెండవమారు (నవూజుబిల్లాహ్/అల్లాహ్ శరణు) హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) మిర్జా గులామ్ అహ్మద్ రూపములో ధిక్కార భూషిత ఖాదియాన్ ఊరిలో ప్రవక్త హోదాలో ఏతెంచిరి. ఈ విశ్వాసపు ప్రాతిపదికగా మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ, తాను ప్రవక్త అని చాటుకొనుటయే కాక తానే స్వయముగా ముహమ్మద్ అని కూడ చాటుకొను చున్నాడు. హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారికి సంబంధించిన ఊరు, పేరు, చర్యలు, హోదా, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిలో యున్న యావత్తు అంశములు మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ పేరున రిజిష్టరు అయి యున్నాయన్నాడు. కాబట్టి ఇప్పుడు ఖాదియానీ ముద్రపడిన ఇస్లామ్ ఎడిషన్ మాత్రము ఆచరణార్హత కలిగి యున్నదని అతని వాదన.

ఖాదియానీయతను లోతుగా తరచి చూడనివారు ఈ ఉపద్రవము యొక్క తీవ్రతను గురించి అంచనా వేయలేరు. ఈ సమూహము మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి మతమును (అల్లాహ్ శరణు) నాశనము చేయు యూదులు, క్రైస్తవుల కార్యకలాపములను పూర్తిచేయు ఒక సాధనముగా అయి యున్నారు. సత్యమేమనగా మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) తరువాత ఇస్లామ్ ప్రపంచములో ఎన్ని ఉపద్రవములు సంభవించెనో,

వీటన్నిటి యొక్క ప్రభావములు కలిసి కూడ ఖాదియానీ ఉపద్రవ ప్రభావము ఎదుట తల వంచుకొని యున్నవి. రండి, చూడండి, మిర్జా గులామ్ ఖాదియానీ మరియు అతని అనుయాయులైన ఖాదియానీలు మరియు నామమాత్రపు అహ్మదీయులు (హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి) రెండవ అవతరణ సిద్ధాంతపు ముసుగులో ఎవరి పదవి ఎవరికిచ్చిరో? ఎవరి హోదా ఎవరి పాలు చేసిరో? ఎవరి కిరీటము ఎవరి తలపై పెట్టిరో?

మిర్జా ఖాదియానీ యొక్క కుమారుడు, మరియు అతని రెండవ పీఠాధిపతి అయిన మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్, తన తండ్రి మిర్జా ఖాదియానీ "స్వయముగా ముహమ్మద్" అని సత్య ప్రమాణముగను, సవివరముగను, స్పష్టమైన పదజాలముతో అనేకమారులు వివరించెను. వాటిలో కొన్నింటిని పరిశీలించండి:

**1.** హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ) తన మనోఫలకముపై ఉద్భవించిన ఉపన్యాసము (ఖుత్‌బయె ఇల్‌హామియ)లో ఇట్లు తెలిపెను: "మన్ ఫరఖ బైనీ వ బైనల్ ముస్తఫా, మా అరఫనీ వమారానీ" అనగా నన్ను మరియు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని వేరు వేరుగా భావించునో, అతడు నన్ను గుర్తించ లేదు, ఎరుగ లేదు, మరియు చూడ లేదు, అర్థము చేసుకొన లేదు. కాబట్టి హుజూర్ (మిర్జా ఖాదియానీ) యొక్క పై ఉపదేశము ఆధారముగా హుజూర్‌ను (మిర్జా ఖాదియానీని) చూచుట అనగా హుజూర్ (మిర్జా) ను నిస్సంశయముగా హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గానే స్వీకరించుట అని భావించ వలయును. (అల్ ఫజ్లె ఖాదియానీ, 17, జూన్, 1915)

**2.** హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) పేరు, కార్య కలాపములు, ప్రాంతముల ప్రాతిపదికగా హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి యొక్క అస్తిత్వమే. అంతేకాక మిర్జా ఖాదియానీ మరియు హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిలో రవ్వంత అంతరము కూడ లేదు. మసీహ్ మౌవూద్ శిష్యుడు మరియు హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు గురువుగా యున్నారు. కానీ ఈ భేదము పేరు, కార్యములు,

ప్రాంతములకు సంబంధించి కాదు. సాధనము లేక ప్రవక్తత పొందు తీరుకు సంబంధించి మాత్రమే. (కలిమతుల్ ఫ్లీసల్, మిర్జా బషీర్ అహ్మద్ ఖాదియానీ విరచితము, పుట 115)

దీనితోబాటు ఖాదియానీ పత్రిక "అల్‌ఫజ్‌లె ఖాదియాన్ యొక్క వివరణలు కూడ పరికించండి:

**3.** అల్లాహ్ యొద్ద హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ) యొక్క కాయము, హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి కాయమునకు సమానము. అనగా అల్లాహ్ యొక్క పుస్తకములో హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) లలో వీరిరువురు వేరువేరు కారు. ఒకే ఔన్నత్యము, ఒకే స్థాయి ఒకే హోదా మరియు ఒకే పేరు కలిగి యున్నారు. అక్షరములలో వీరిద్దరైనను, అర్థములో ఒక్కరే. (అల్ ఫజ్‌లె ఖాదియాన్ పత్రిక, 16, సెప్టంబరు, 1915/ఖాదియానీ మతము, పుట 207)

4. ఓ ముల్మానులని పిలువ బడువారా! మీరు నిజమైన ఇస్లామ్ ఔన్నత్యమును కోరుచుండినను, మిగిలిన ప్రపంచమును తమ వైపుకు పిలుచు చుండిన వారయినను, సత్యమైన ఇస్లామ్ వైపుకు రండి. (అనగా అర్థమేమి? ప్రస్తుత ముసల్మానుల మతము అసత్యపు మతమని అర్థమా? (అల్లాహ్ శరణు) మసీహ్ మౌవూద్‌లో లీనమగువాని ద్వారా భయభక్తుల మార్గములు తెరుచు కొనును. అతనిని అనుసరించిననే ఈ నాడు మానవ కళ్యాణమునకు వలయు జీవన మార్గములు అలవరచు కొనుటకు మార్గములు సుగమమగును. ఇతని అనుకరణ ద్వారా మానవుడు కృతార్థత మరియు విముక్తి కొరకు కోరుకొన్న గమ్యముల వరకు చేరగలడు. ఎవరైతే పదమూడు వందల సంవత్సరముల పూర్వము "సర్వలోక దయాళుడు" అయి వచ్చెనో అతడే ఆద్యంతులకు గర్వకారకుడు. (అల్ ఫజ్‌లె ఖాదియాన్, 26, సెప్టంబరు, 1915, ఖాదియానీ మజ్‌హబ్ కా ఇల్మీ ముతాలఅ" అను గ్రంథము నుండి గ్రహీతము, పుట 562)

**5.** ఇప్పుడు సమస్య తేటతెల్లమైనది. నబీకరీమ్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని విశ్వసించకున్న ధర్మభ్రష్టుడైతే, మసీహ్ మౌవూద్ (మిర్జా గులామ్ ఖాదియానీ) యొక్క తృణీకారము కూడ మతభ్రష్టత (కుఫ్ర్) కావలసి యున్నది. ఎందువల్ల ననగా మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) నబీ కరీమ్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్)

గారి కన్నా వేరు కాదు. ఇతడు ఆయనే. మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) ను తృణీకరించిన వాడు మతభ్రష్టుడు కాకుండిన (అల్లహ్ శరణు) నబీ కరీమ్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని ధిక్కరించువాడు కూడ ధర్మభ్రష్టుడు (కాఫిర్) కాడు. మొదటి ఆగమనమును (బిత్‌సత్) ను ధిక్కరించిన వాడు కాఫిర్ అగుట, రెండవ ఆగమనములో హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) పలుకుల ప్రకారము ఆయన (మిర్జా ఖాదియానీ) యొక్క ఆత్మ బలవత్తరమై, సంపూర్ణమై, శక్తివంతమైనదిగా యుండిన, ఆయనను (మిర్జా ఖాదియానీని) ధిక్కరించుట ధర్మభ్రష్టత (కుఫ్ర్) కాకుండ యుండుట – ఇది ఏ విధముగా సాధ్యమగును. (కలిమతుల్ ఫస్ల్, పుట 146–147)

**6.** అబద్ధపు ప్రవక్త సన్నిధిలో చీపురు పట్టే అతని ఆస్థాన కవి ఖాజీ జహూరుద్దీన్ అక్మల్ ఇట్లు చెప్పు చున్నాడు:

"ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఏతెంచిరి మనలో,
ఔన్నత్యముతో ముందుకన్నా మిన్నయై.
ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ను చూడదలచిరే ఓ అక్మల్!
గులామ్ అహ్మద్‌ను చూడు ఖాదియానీలో" (బద్‌రె ఖాదియాన్ పత్రిక, 25, అక్టోబరు, 1906, ఖాదియానీ మజ్‌హబ్‌కా ఇల్మీ ముహాసిబ అను గ్రంథము నుండి గ్రహీతము)

**7.** మరొకచోట ఈ తుంటరి కవి ఇట్లు చెప్పు చున్నాడు:

తొలి ఆగమనములో ముహమ్మద్, ఇప్పుడైతే అహ్మద్‌వు.
నీపై మరల అవతరింపబడినది ఖుర్ఆన్, ఓ రసూలె ఖదనీ!
నీ పాద ధూళిని కంటి కాటుకగా వాడు కొందురు,
జీలానీ పాదుషా అయిన గౌసె ఆజమ్! ఓ రసూలె ఖదనీ!

(ఖాదియానీ వార్తా పత్రిక, "రోజ్‌నామ అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 16, అక్టోబర్, 1922, సుబూత్ హాజిర్ హై అను గ్రంథము నుండి గ్రహింప బడినది, పుట 141, ముహమ్మద్ మతీన్ ఖాలిద్ విరచితము)

మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ తాను స్వయానా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) అయినట్లు చేసిన ప్రకటన, అతడు మరియు అతని అనుయాయులు వ్రాసిన సిగ్గుమాలిన వ్రాతలు ఇవి. వీటి ప్రతి అక్షరము, ప్రతి

పదము నుండి మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి గౌరవ మర్యాదల పట్ల ధిక్కార భావముల వెల్లువ కనబడు చున్నది. ఇటువంటి చాటింపుల కారణముగా ఇహపర లోకముల నాయకులైన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి గౌరవ మర్యాదలు మరియు ఔన్నత్యములపై ఎలాంటి దుష్ప్రభావము పడునో, దీని తీవ్రత యొక్క అనుభూతి స్వయముగా మిర్జా ఖాదియానీకు గానీ అతని అనుచర సమూహమునకు గానీ లేదు. స్వయానా ముహమ్మద్ (గులామ్ అహ్మద్ ఖాదియానీ తనకు తాను భావించు కొన్నది) అను చాటింపు వల్ల సాధారణ ముసల్మానుల విశ్వాసములో కలుగు అల్లకల్లోలము మరియు ఆలోచనలలోను, దృక్పథములలోను ఏర్పడు భూకంపమును "షహీదె ఇస్లామ్, ముజాహిదె ఖత్‌మె నుబువ్వత్ ముజాహిద్ (అంతిమ ప్రవక్తత్వపు విశ్వాసపు ధర్మపోరాటి) అయిన హజ్రత్ మౌలానా యూసుఫ్ లూధియానవీ రహ్మతుల్లాహి అలైహి గారు ఈ విధముగా విశదపరచిరి. ఇందులో సంపూర్ణ నీతి బోధనలు మరియు హితము కోరిన వాక్కులతో ఖాదియానీలను నచ్చజెప్పుచు ఇట్లు వ్రాయుచున్నారు:

మన సోదరులు ఆలోచించ వలసినదేమనగా, మిర్జా గులామ్ ఖాదియానీ యొక్క "తాను స్వయముగా ముహమ్మద్ ప్రవక్త" అను విశ్వాసము, బుద్ధి వివేకముల త్రాసులో ఎంత వరకు సరితూగ గలదు? ఒకవేళ మిర్జా ఖాదియానీ స్వయముగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారే అయితే – మరి **మొదటి వైపు**

మిర్జా గులామ్ ముర్తజా యొక్క శుక్రము (బీజము) నుండి ఎవరు జన్మించెను?
చిరాఘ్ బీబీ గర్భములో ఎవడుండెను?
జన్నత్ బీబీ ఎవరితో కలిసి కలువలుగా జన్మించెను?
చిన్నప్పుడు పిట్టల వేట ఎవడు చేసెడివాడు?
గుల్‌అలీషా శిష్యరికము ఎవరు నెరపిరి?
సియాల్‌కోట్ కచేరిలో బ్రిటిషు సర్కారుకు నౌకరుగా ఎవడుండెను?
ఇంగ్లీషువారి కోర్టులో "మిర్జా హాజిర్" అని ఎవరి నుద్దేశించి పిలువబడు చుండెడిది?

ఇంగ్లీషు చట్టముల పరీక్షకు సంసిద్ధులైరి ఎవరు వ్రాసిరి? అందు ఎవరు ఫెయిల్ అయ్యిరి?

ముహ్‌తరిమ హుర్మత్ బీబీకి విడాకులెవరిచ్చిరి?

మిర్జా సుల్తాన్ అహ్మద్ మరియ ఫజల్ అహ్మద్‌ను ఎవరు అవిధేయ కుమారులని చాటిరి?

ముహ్‌తరిమ ముహమ్మదీ బేగం ప్రేమలో ఎవరు పడెను?

ఆమెతో వివాహమగునని ఎవరు భవిష్యవాణిని వినిపించెను?

సదరు భవిష్యవాణిని తన సత్యాసత్యానికి కొలబద్దగా ఎవడు చేసుకొనెను?

మరియు ఆమెను కలిసికొనుటలో ఎవరు నిరుత్తీర్ణుడయ్యెను?

నుస్రత్ జహాన్ బేగము యొక్క వరుడెవరు?

మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ మరియు మిర్జా బషీర్ అహ్మద్ తండ్రి ఎవరు?

**రెండవ వైపు - మిర్జా గులామ్ అహ్మద్ మరియు మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఒకే వ్యక్తి యొక్క రెండు పేర్లయిన:**

హిరా గుహలో అల్లాహ్ వాణి ఎవరిపై అవతరింప బడినది?

తాయిఫ్‌లో ఎవరు రక్తసిక్తము గావింప బడిరి?

చంద్రుని ఎవరు రెండు భాగములుగా చేసిరి?

మక్కా నగరము నుండి మదీనా నగరమునకు ఎవరు హిజ్రత్ (ధర్మ వలస) చేసిరి?

సూర్ గుహలో ఎవరు తలదాచుకొనిరి?

మక్కతుల్ ముకర్రమ ఎవరి చేతుల మీద జయింపబడినది?

హజ్రత్ హమ్‌జ (రజి.) మరియు హజ్రత్ అబ్బాస్ (రజి.) గారుల సోదర పుత్రులెవరు?

హజ్రత్ అబూబక్ర్ (రజి.) మరియు హజ్రత్ ఉమర్ (రజి.) గారుల అల్లుడెవరు?

హ(జత్ ఆయెష (రజి.) మరియు హ(జత్ హఫ్సా (రజి.) గారుల భర్త ఎవరు?

హ(జత్ ఉస్మాన్ (రజి.) మరియు హ(జత్ అలీ (రజి.) గార్లు ఎవరు అల్లుళ్ళు?

హ(జత్ ఫాతిమా, జైనబ్, రుఖయ్య, ఉమ్మెకుల్సూమ్ (రజియల్లాహు తఆలా అన్‌హుమ్) ఎవరి కుమార్తెలు?

హ(జత్ హసన్ (రజి.) మరియు హ(జత్ హుసేన్ (రజి.) ఎవరి మనుమలు?

బద్ర్ మరియు హునైన్ యుద్ధములలో ఎవరు పాల్గొనిరి?

షబ్-ఎ-మేరాజ్ లో సమస్త ప్రవక్తల ఇమామ్‌గా ఎవరుండిరి?

ఖీసర్ మరియు కి(స్రా మెడలు ఎవరి బానిసల ఎదుట వంగినవి?

మొదటి భాగపు ప్రశ్నలకు సమాధనముగా "ప్రవక్త ముహమ్మద్" (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారనియు రెండవ భాగపు ప్రశ్నలకు సమాధనముగా "మిర్జా గులామ్ ఖాదియానీ" అని చెప్పగలరా? "ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు మరల ఏతెంచిరి మనలో మరియు ఔన్నత్యములో ముందు కన్నా మిన్నయై" అని పాటలు పాడకొనే, దారి తప్పిన ఓ సోదరులారా! అల్లాహ్ కొరకు కొంత ఆలోచించండి. హ(జత్ ముహమ్మద్" (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారిని ఖాదియాన్‌లో మరల పుట్టించి హ(జత్ ముహమ్మద్" (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి పట్ల ఎంత వరకు న్యాయము చేసిరి? అల్లాహ్ మీకు కూడ తెలివి తేటలు, అర్థము చేసుకొనే శక్తి ప్రసాదించి యున్నాడు. మిర్జా గులామ్ ఖాదియానీయే మహా ప్రవక్త ముహమ్మద్" (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు అన్న వాదనను బుద్ధి వివేకము అను త్రాసులో తూయండి. తరువాత చూడండి, మీరు ఎవరి కిరీటమును ఎవరి శీర్షికపై పెట్టితిరో? ఎవరి నిధి ఎవరి పరము గావించితిరో? చివరికి ప్రాచీన "ముహమ్మద్ రసూలుల్లాహ్"లో (అల్లాహ్ శరణు) మీకు ఏ లోపము కనబడినదని మీరు ఆయన కన్న ఎక్కువ ఔన్నత్యము "ముహమ్మద్ రసూలుల్లాహ్"ను ఖాదియాన్‌లో అవతరింప జేసుకున్నారు? (తౌహ్ఫయె ఖాదియానియత్, 1/158-159)

## 05. ప్రవక్తలనందరిని తృణీకరించుట

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తరువాత మిర్జా ఖాదియానీ ప్రవక్తలందరి పవిత్రతను కూడ మట్టిపాలు చేసెను. ఒకచో వారి ఔన్నత్యమును

కించపరచెను, మరొకచో తనకు తాను వారి (ప్రవక్తల) కన్నా గొప్పవాడని చాటుకొనెను. ఈ రెండు విధములైన చర్యలు కూడ ధర్మధిక్కార (కుఫ్ర్) కారకములు. పై వ్రాతలను పరికించిన తరువాత ఇటువంటి వ్యక్తిని "నబి" (ప్రవక్త) అనుట అటుంచి, ఒక సంస్కార వంతుడైన మనిషి అని అనుకోవచ్చునా? ప్రవక్తల యెడ ధిక్కార భావమును గురించి స్వయముగా మిర్జా ఖాదియానీ యొక్క విశ్వాసములు పరికించండి. తరువాత మీరు అతని వ్రాతలు చదవండి. అతని విశ్వాసము అతని వ్రాతల నడుమ ఎంత వరకు పొంతన ఉన్నదో, ఎంతటి వైపరీత్యమున్నదో చూడండి.

## 06. ప్రవక్తలను హీనపరచుట అల్లాహ్ కోప కారణ మగును

మిర్జా ఖాదియానీ ఇట్లు చెప్పు చున్నాడు: "ఇస్లామ్‌లో ఏ ఒక్క ప్రవక్తను కించపరచుట ధర్మధిక్కార నేరమగును. అందరిపై విశ్వాసముంచుట ధర్మవిధి. ఏ ఒక ప్రవక్తను సంజ్ఞతో కించపరచుట కూడ గొప్ప పాపము మరియు అల్లాహ్ కోప కారకము." (రూహానీ ఖజాయిన్, సంపుటి 23, పుట 390)

మిర్జా తన ఈ వ్రాతలో ప్రవక్తను కించపరచుటను అల్లాహ్ కోపకారణమని నిర్ధారించెను. పాఠకులు సదరు వ్రాతను దృష్టిలో యుంచుకొని ప్రవక్తలయెడ స్వయముగా మిర్జా యొక్క దూషణ భూషిత ఈ క్రింది వ్రాతలను పరికించి, అల్లాహ్ కోపానికి మిర్జా అర్హుడవునా కాదా తీర్పునివ్వండి.

## 07. హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్‌ను కించపరచుట

మిర్జా ఖాదియానీ హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారిపై తన గొప్పతనమును ఇట్లు తెలుపు కొనెను: అల్లాహు తఆలా నా కొరకు ఎన్ని నిరూపణలు చూపు చున్నాడనగా, వాటిని ఒకవేళ హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారి కాలములో చూపెట్టి యుండిన, ఆ కాలపు ప్రజలు తుఫానులో మునిగి యుండెడి వారు కారు. (రూహానీ ఖజాయిన్, సంపుటి 22, పుట 575)

## 08. హజ్రత్ మూసా అలైహిస్సలామ్‌ను కించపరచుట

మిర్జా ఖాదియానీ హజ్రత్ మూసా అలైహిస్సలామ్ పై అమాయక పిల్లల సామూహిక హత్యానిందను మోపుచున్నాడు.

"హజ్రత్ మూసా అలైహిస్సలామ్‌గారు లక్షల మంది అమాయక పిల్లలను చంపివేసిరి." (రూహానీ ఖజాయిన్, సంపుటి 9, పుట 353)

ఒక మాంత్రికుని సలహాపై ఫిర్‌ఔన్, పిల్లల సామూహిక హత్య చేయించెనని ఒక సాధారణ ధర్మ (మత) జ్ఞానమున్న ముస్లిమ్‌కు కూడ తెలియును. ఖుర్‌ఆన్ కూడ ఇందుకు సాక్ష్యము చెప్పుచున్నది. కానీ మిర్జా ఖాదియానీ, ఈ నిందను మూసా (అలైహిస్సలామ్) ప్రవక్త గారిపై మోపి ఆయనగారి పవిత్ర వ్యక్తిత్వమును దూషించెను.

## 09. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలామ్ గారిని కించపరచుట

ఖాదియాన్ యొక్క ఈ "కానాదజ్జాల్" (ఇతని వికార వదనము అతని చిత్తరువులో చూడనగును) తనకు తాను ప్రవక్త హజ్రత్ ముహమ్మద్" (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ధర్మ సమాజపు యూసుఫ్ అలైహిస్సలామ్ అని చెప్పుకొను చున్నాడు. మరియు ఆయన (యూసుఫ్ అలైహిస్సలామ్) గారిపై తన ఆధిక్యతను ఇట్లు వ్యక్తపరచుకొను చున్నాడు. "అందు వల్ల ఈ ధర్మసమాజపు యూసుఫ్ అనగా ఈ అధముడు (మిర్జా ఖాదియానీ) ఇస్రాయీలీ యూసుఫ్ (ప్రవక్త) కన్నా అధికుడు. ఎందువల్ల ననగా ఈ వినయుడు (మిర్జా ఖాదియానీ) చెరసాల ప్రార్థన చేసికూడ చెరసాల నుండి రక్షింపబడినవాడు, కానీ యాఖూబ్ అలైహిస్సలామ్ గారి కుమారుడు హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలామ్ చెరలో బంధింప బడెను". (రూహానీ ఖజాయిన్, సంపుటి 21, పుట 99)

## 10. మిర్జా ఖాదియానీ ఒక్కడే అందరు ప్రవక్తల కలయిక

అందరు ప్రవక్తలను విడివిడిగా ధిక్కరించుటచే మిర్జా ఖాదియానీ యొక్క చపల చిత్త ప్రవృత్తికి శాంతము లభించక పోవుట వల్ల తానే అందరు ప్రవక్తల దేహధరుడు, అందరు ప్రవక్తల రూపములను కలగలపిన రూపి అని చాటుకొని ఒకే వాక్యములో సర్వ ప్రవక్తల కించపరచుట అతనికే చెల్లును. ఈ పరంపరలో అతడు ఇట్లు వ్రాసెను:

"అల్లాహు తఆలా నన్ను సమస్త ప్రవక్తల ప్రదర్శకునిగా, రూపముగా

చేసెను. అందరి ప్రవక్తల పేర్లను నా వైపుకు మరలించెను. నేను ఆదమ్‌ను, నేను షీత్‌ను, నేను నూహ్‌ను, నేను ఇబ్రాహీమ్‌ను, నేను ఇస్‌హాఖ్‌ను, నేను ఇస్మాయిల్‌ను, నేను యాఖూబ్‌ను, నేను యూసుఫ్‌ను, నేను మూసాను, నేను దావూద్‌ను, నేను ఈసాను మరియు మహాప్రవక్త ముహమ్మద్"(సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి పేరు యొక్క సంపూర్ణ ప్రదర్శకుడను నేనే." (రూహానీ ఖజాయిన్, సంపుటి 22, పుట 76)

ఒకచోట మిర్జా ఖాదియానీ తన ఫారశీక కవిత్వములో ఇట్లు చెప్పెను:

ప్రతి ప్రవక్త కిచ్చిరి మధు పాత్ర,
అట్టి పాత్రలన్నీ నిండుగా నాకిచ్చిరి,
నా రాకతో ప్రవక్త లందరు జీవించిరి,
అందరు ప్రవక్తలు నా దుస్తులలో దాగిరి. (రూహానీ ఖజాయిన్, సంపుటి 18, పుట 477-478)

## 11. మిర్జా గులామ్ ఖాదియానీ బనీఇస్రాయీలుల ప్రవక్తల కన్నను ఉన్నతుడు

మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ ఇట్లు వ్రాయు చున్నాడు:

"మసీహ్ మౌవూద్ (మిర్జా) యొక్క ఛాయా ప్రవక్తత్వము (జిల్లీ నబువ్వత్) హీనమైన (దిగజారిన) ప్రవక్తత్వము కాదు. అల్లాహ్ పై ఒట్టు. ఈ ప్రవక్తత్వము ఒక వైపు యజమాని స్థానమును పెంచినది. మరియొక వైపు బానిసను కూడ అట్టి స్థానము పైననే నిబెట్టినది. అట్టి ఉన్నత స్థానము వరకు బనీ ఇస్రాయీలు ప్రవక్తలు కూడ చేరలేదు." (కలితుల్ ఫస్ల్, పుట 114)

**నోట్ :** ఒకే వాక్యములో బషీరుద్దీన్ మహ్‌మూద్, మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ఉన్నత స్థానమును తగ్గించు ఘోర నేరసహిత ప్రయత్నము చేసెను. మరియు యజమాని (నబీ సల్లల్లాహు అలైహి వ సల్లమ్) యొక్క ఔన్నత్యమునకు మిర్జా గులామ్ అహ్మద్ కారకుడు అని చూపెను. అటుపై మిర్జా ఖాదియానీను బనీఇస్రాయీల్ ప్రవక్తల కన్నను ఉన్నతుడని చెప్పెను.

# నాలుగవ కాండము
# సహాబా (రజి.) మరియు అహ్‌లెబైత్ (రజి.) లను కించపరచుట

## 01. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి.) గారిని కించ పరచుట

మిర్జా ఖాదియానీ, హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి.) గారికి ప్రతిగా తన గొప్పతనమును ఇట్లు వివరించు చున్నాడు:

"మిర్జా ఖాదియానీ ఎలాంటి మహ్‌దీ? ఆయన హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి.) గారి స్థానముతో సమానుడా?" అని ఇబ్నె సీరీన్ (రహ్మ.) గారిని ప్రశ్నించగా, ఆయనగారు దానికి సమాధానముగా "అబూబక్ర్ ఏమి, ఆయన (మిర్జా ఖాదియానీ) కొంతమంది ప్రవక్తల కన్నను ఉన్నతుడు" అని పలికెను. అట్టి మహ్‌దీని నేను (మిర్జా ఖాదియానీ). (మజ్‌మూఅయె ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 278)

**నోట్ :** హజ్రత్ ఇబ్నె సీరీన్ (రహ్మ.) గారిపై ఇది పూర్తిగా నింద. ఈయన గారివి, ఇటువంటి నేరపూరిత వ్రాతలు ఏవియు లేవు.

## 02. హజ్రాతె షేఖైన్ అనగా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి.) మరియు హజ్రత్ ఉమర్ (రజి.) గార్లను కించపరచుట

ధిక్కార భూషితుడైన ఒక ఖాదియానీ ఇట్లు చెప్పుచున్నాడు: "అబూబక్ర్ మరియు ఉమర్ ఏపాటివారు? వీరు హజ్రత్ గులామ్ అహ్మద్ ఖాదియానీ యొక్క పాదరక్షల గుండీలు విప్పుటకు కూడ యోగ్యులు కారు." (మాసపత్రిక, అల్‌మహ్‌దీ, జనవరి, ఫిబ్రవరి, 1915)

## 03. హజ్రత్ అలీ (రజి.) గారిని కించపరచుట

"పాతధర్మ ప్రాతినిధ్యపు (ఖిలాఫత్) వ్యవహారమును విడనాడండి. ఇప్పుడు క్రొత్త ప్రాతినిధ్యమును పొందండి. ఒక సజీవ అలీ మీలో ప్రత్యక్షముగా ఉన్నాడు. ఇతనిని వదలివేయు చున్నారు. మరియు నిర్జీవ అలీని వెదకు చున్నారు." అని మిర్జా ఖాదియానీ హజ్రత్ అలీని గురించి వ్రాసి యున్నాడు.

## 04. హజ్రత్ ఫాతిమా (రజి.) గారిని లజ్జా రహితముగా కించపరచుట

స్వర్గకాంత (ఖాతూనె జన్నత్) హజ్రత్ ఫాతిమా (రజి.) ను గూర్చి మిర్జా ఖాదియానీ యొక్క సిగ్గుమాలిన మాటలు పరికించండి:

"హజ్రత్ ఫాతిమా (రజి.) కు పరమ దార్శనికత కలిగిన (కష్ఫ్) స్థితిలో తన తొడపై నాతలనుంచి, నన్ను చూపుచు నేను ఇందులోని వాడను" అని పలికిరి. (ఏక్ గలతీకా ఉజాలా, పుట 11, మిర్జాగులామ్ అహ్మద్ ఖాదియానీ విరచితము)

## 05. హజ్రత్ అబూహురైరా (రజి.) గారిని కించపరచుట

మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి సహచరులు (సహాబా) హజ్రత్ అబూహురైరా (రజి.) గారిని గురించి ఇట్లు చెప్పు చున్నాడు:

"ఖుర్ఆన్ షరీఫ్ మీద విశ్వాస ముంచిన వ్యక్తి, అబూహురైరా (రజి.) గారి వచనములను పనికిరాని సామానుల వలె పారవేయుట తప్పనిసరి. (రూహానీ ఖజాయిన్, సంపుటి 21, పుట 410)

ఇంకను ఇట్లు చెప్పు చున్నాడు:

"అబూహురైరా(రజి.) మందమతి. అర్థము చేసికొను శక్తి లేనివాడు." (రూహానీ ఖజాయిన్, సంపుటి 19, పుట 127)

## 06. హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి మనుమడు హజ్రత్ హుసైన్ (రజి.) గారిని కించపరచుట

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి మనుమడు హజ్రత్ హుసైన్ (రజి.) గారి ఔన్నత్యమును అనేక సందర్భములలో మిర్జా ఖాదియానీ తూలనాడి యున్నాడు. ఒకచోట ఇట్లు వ్రాసి యున్నాడు.

"నాలో మరియు మీ హుసైన్‌లో చాలా భేదమున్నది. ఎందుకనగా నాకు సర్వ వేళలలో అల్లాహ్ సహాయము, సహకారము లభించు చున్నది." (రూహానీ ఖజాయిన్, సంపుటి 19, పుట 181)

ఇంకను ఇట్లు వ్రాసి యున్నాడు: “నేను అల్లాహ్ మార్గములో వధింపబడిన వాడను. కాని హుసైన్ శత్రువుల చేత వధింప బడినవాడు. అంతరము తేటతెల్లముగాను స్పష్టముగాను ఉన్నది.” (రూహానీ ఖజాయిన్, సంపుటి 19, పుట 193)

ఒకచోట హజ్రత్ హుసైన్ (రజి.) గారి ధర్మ మహామరణము (షహాదత్), “షహాదతె కర్బలాను” ఇట్లు హాస్యాస్పదము గావించెను:

నా విహారము సర్వవేళల కర్బలాలోనే,
అటువంటి వంద హుసైనులు నాజేబులోనే. (రూహానీ ఖజాయిన్, సం18,/477)

## 07. వంద మంది హజ్రత్ హుసైన్ (రజి.) ల ఖుర్బానీలు మిర్జా ఖాదియానీ యొక్క ఒక్క నిముషమునకు సమానము

మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్, తన తండ్రి మరియు మార్గదర్శకుని పై ద్విపద యొక్క భావ విశదీకరణ ఇట్లు గావించు చున్నాడు: “నా జేబులో వంద హుసైన్‌లు ఉన్నారు.” అనగా నేను (మిర్జా గులామ్ ఖాదియానీ) వంద హుసైనులకు సమానమని చెప్పినట్లు ప్రజలు భావిస్తున్నారు. కాని నేనంటున్నాను, దీని అర్థము ఇంతకన్నా గొప్పగా ఉన్నది. అదేమనగా, నాయొక్క ప్రతి ఒక్క నిమిషపు ఖుర్బానీ వంద హుసైనుల ఖుర్బానీతో సమానము. ఇహలోకపు లోకుల చింతలతో చితికిపోయి, నలువైపులా అంధకారము మురిసిపోయి, ఇస్లామ్ పేరు తుడిచిపెట్టుకొని పోతున్న సమయమున, మేల్కొని నిలబడి, రాత్రింబవుళ్ళు ప్రాపంచిక దుఃఖమును గ్రోలుచు ఇస్లామ్‌ను కాపాడి నిబెట్టుటకు పూనుకొనిన వ్యక్తి అయిన మిర్జా యొక్క ఖుర్బానీ, వంద హుసైనుల ఖుర్బానీలతో సరిసమానము కాదని ఎవరు చెప్పగలరు? హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) ఇమామ్ హుసైన్‌కు సమానుడా లేక తక్కువా? అన్నది చిలిపి ప్రశ్న. హజ్రత్ ఇమామ్ హుసైన్ అల్లాహ్ ప్రియుడు. (వలీ) అయితే ఇస్లామ్ తుడిచి పెట్టుకొని పోవుటను చూచి హజ్రత్ మసీహ్ మౌవూద్ (గులామ్ ఖాదియానీ)కు కలిగినంత దుఃఖము, కష్టము ఆయన (హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి.)) గారికి ఎట్లు కలిగి యుంటుంది. హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి.) ధర్మహతుడైన (షహీద్) సమయములో లక్షల

మంది అల్లాహ్ ప్రియులు (ఔలియా అల్లాహ్) ఉండిరి. ఇస్లామ్ కూడ తన ఔన్నత్యములో ఉండెను. ఆ సమయములో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహుఅలైహి వసల్లమ్) గారు జన్మించి నప్పుడుండిన పరిస్థితులలో జన్మించినవ్యక్తి (మిర్జా ఖాదియానీ) కుండు దుఃఖము ఇమామ్ గారికెట్లు సంభవించును? ఇమామ్ హుసైన్ గారి ధర్మప్రాణత్యాగము (షహాదత్) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి ధర్మప్రాణత్యాగము కన్న గొప్పదని ఎవరు చెప్పగలరు? ఎందుకనగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారు ఓర్చినన్ని కష్టములు, ఇమామ్ హుసైన్ గారికి ఓర్వవలసిన అవసరము లేకుండెను. అదేవిధముగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) యొక్క ధర్మ ప్రాణత్యాగము కూడ మహా గొప్పది. మిర్జా సాహెబ్ ఇంటిలో కూర్చొని ఉండిరి కదా, మరి ఏ విధముగా ఈయన గారి ధర్మప్రాణ త్యాగము ఇమామ్ హుసైన్ గారి కన్నా గొప్పదియైనది? అందుకు ముహమ్మద్ (సల్లల్లాహుఅలైహి వసల్లమ్) గారు ఇమామ్ హుసైన్ గారి వలె పరమపదించిరా? లేదు. కాని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి త్యాగములు ఇమామ్ హుసైన్ (రజి.) గారి కన్న తక్కువగా ఉన్నదని ఎవరు చెప్పగలరు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి లిప్తపాటి త్యాగము హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి.) గారి యవజ్జీవ త్యాగముల కన్న మిన్నయై యుండెను. ఎట్లు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి త్యాగములు గొప్పవో, అట్లే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారుండినప్పటి క్లిష్ట పరిస్థితులలో ఇస్లామ్ సేవకు పూనుకొన్న వ్యక్తి (మిర్జా ఖాదియానీ) యొక్క ధర్మ త్యాము కూడ గొప్పగానే ఉండి ఉండును. అందుకనే మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) ఇట్లు చెప్పెను:

> నా విహారము సర్వ వేళల కర్బలాలోనే,
> అటువంటి వంద హుసైనులు నా జేబులోనే.

నేను ప్రతి నిమిషము వంద కర్బలా కష్టములు మోయు చున్నాను. నేను ప్రతి నిమిషము కర్బలాలో విహరించు చున్నాను.

# ఐదవ కాండము
# ఖుర్ఆన్ మరియు హదీసులను కించపరచుట

## 01. మిర్జా ఖాదియానీ యొక్క మనోవాణి కూడ అల్లాహ్ ప్రవచనములే

ఎంతటి ప్రపంచ ప్రసిద్ధ మహత్తర మహనీయుని వచనములైనా, అవి ఎంతటి సత్యము, నిర్మలము, ఉన్నతము, ప్రామాణికములైనా పవిత్రమైన ఖుర్ఆన్ దివ్య వచనములతో సమానము కాదని అందిరి విశ్వాసుల (ముస్లిమ్‌ల) ఏకైక విశ్వాసము. అట్టి విశ్వాసమునకు విరుద్ధముగా మిర్జా ఖాదియానీ కుమారుడు మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ తన తండ్రి యొక్క షైతానీ మనో వాక్కులను గురించి ఇట్లు వ్రాయు చున్నాడు:

**1.** పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము మరియు మసీహ్ మౌవూద్ యొక్క మనోవాణి – రెండును అల్లాహ్ వచనములు. రెండింటిలో పరస్పర వైరుధ్యమునకు ఆస్కారము లేనేలేదు. (ఖాదియానీ పత్రిక అల్‌ఫజ్ల్ ఖాదియాన్, 29, ఏప్రిల్, 1915, ఖాదియానీ మతము యొక్క శాస్త్ర పరిశీలన, పుట 272 యొక్క అన్వయముతో)

**2.** మిర్జా ఖాదియానీ యొక్క ఆస్థానకవి (మిర్జా ఖాదియానీ గురించి) ఇట్లు చెప్పు చున్నాడు:

తొలి ఆగమనములో ముహమ్మద్, ఇప్పుడైతే అహ్మద్‌వు,
నీపై మరల ఆవిష్కరింపబడినది ఖుర్ఆన్, ఓ రసూలె ఖదనీ. (నగ్మయె అక్మల్, పుట127, సంకలన కర్త కవి ఖాజీ జహూరుద్దీన్ అక్మల్)

స్వయముగా మిర్జా ఖాదియానీ పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథమును గురించి ఇట్టి నేరపూరిత వాక్యములు వ్రాసి యున్నాడు:

పవిత్రమైన ఖుర్ఆన్ మరియు నా (మిర్జా) పలుకులు అల్లాహ్ యొక్క గ్రంథము (తజ్‌కిరహ్ పుట 77)

## 02. పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథములో మార్పులు చేర్పులు

పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథము ఇట్లు వివరించి యున్నది: హ్రజత్ ఈసా అలైహిస్సలామ్ గారు తన జాతికి, తన తరువాత మహా ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి యొక్క దివ్య ఆగమనమును గురించి శుభవార్త వినిపించి ఇట్లు విశదపరచిరి:

"మరియు నేను ఒక ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) గారి రాకను గురించి శుభవార్త వినిపించుటకు వచ్చియున్నాను. వారు నా తరువాత ఏతెంచెదరు. మరియు వారి ప్రియ నామధేయము అహ్మద్."(సూరహ్అస్సఫ్, / 6)

**1.** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ హద్దుమీరిన ధైర్యము మరియు హఠముతో ఇట్లు చాటిచెప్పెను: ఈ పవిత్ర వాక్కులో నా రాకను గురించి భవిష్యవాణి వినిపింపబడి యున్నది. అహ్మద్‌కు అర్థము నేనే. (రూహానీ ఖజాయిన్, భా. 3, పే. 463)

**2.** మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి యొక్క ప్రధాన గౌరవ ప్రదమైన "మిత్‌రాజ్" (గగనయాత్ర) ను కూడ తనకు సంబంధించినదిగా పేర్కొనెను. (హఖీఖతుల్ వహీ, రూహానీ ఖాజాయిన్, సంపుటి 22, పుట 81)

ఇదియును గాక, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి దివ్య ఔన్నత్యమునకు సంబంధించి అవతరింపబడిన అనేక వాక్యములు కూడ తనను గురించి చెప్పుచున్నవని మజ్‌మూఅయె ఇల్హామాత్ తజ్కిరహ్, పుట 281,282, 621, 634లలో పేర్కొనెను.

## 03. తనపై అల్లాహ్ వాణి అవతరించు చున్నదని ప్రకటించుట

సూరయె బఖర యొక్క ప్రారంభపు సూక్తులలో ప్రగాఢ విశ్వాసి అగుటకు

దివ్యవాణికి సంబంధించి ఇట్లు చెప్పబడి యున్నది: ప్రవక్త హ|జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిపై అవతరించిన సూక్తులను విశ్వసించుట, గత ప్రవక్తలపై అవతరింప బడిన వాటిని సత్యమని భావించుట. ప్రవక్త హ|జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత దివ్యవాణి అవతరణను గురించి ఖుర్ఆన్ మజీద్‌లో ఏమియు చెప్పలేదు. మన ప్రవక్త హ|జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు కూడ తన తరువాత దివ్యవాణి అవతరణను గురించి తన ధర్మ సమాజమునకు ఏమియు చెప్పలేదు. కానీ మిర్జా గులామ్ ఖాదియానీ మాత్రము ప్రవక్త హ|జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరువాత తనపై దివ్యవాణి అవతరణను ప్రకటించుకొనెను. ఇతనిని (మిర్జాగులామ్ ఖాదియానీని) నమ్మువారు కూడ ఇటువంటి విశ్వాసముతోనే యున్నారు. ఇది ప్రస్ఫుటమైన ధర్మధిక్కారము (కుఫ్ర్).

కావున మిర్జా ఖాదియానీ తన షైతానీ మనోవాణి (ఇల్హామ్) ను కూడ పవిత్రమైన ఖుర్ఆన్ వాక్యములతో సమానమని నిర్ణయించినాడు. ఖుర్ఆన్ వలె తన భావనలు కూడ నిశ్శంసయములని, ఖచ్చితమైనవని వక్కాణించినాడు. ఈ విషయముగా అతని తుంటరి వ్రాతలు కొన్నింటిని పరిశీలించండి:

**01.** నేను ఏవిధముగా పవిత్రమైన ఖుర్ఆన్ వాక్యములను విశ్వసించు చున్నానో, అట్లే నామీద అవతరింపబడిన అల్లాహ్ యొక్క ఈ బహిరంగ వాణిని కూడ విశ్వసించు చున్నాను. దీని సత్యము, పరంపర సంజ్ఞల ద్వారా నాకు తెలియ వచ్చినది. అందుకు నేను అల్లాహ్ నివాసమైన కత్‌బలో నిలబడి, హ|జత్ మూసా అలైహిస్సలామ్, హ|జత్ ఈసా అలైహిస్సలామ్, మరియు హ|జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిపై అవతరింపబడిన అల్లాహ్ సత్యవాణియే నాపై కూడ అవతరింప బడినదని ప్రమాణము చేయుచున్నాను. (రూహానీ ఖజాయిన్, భా. 22, పే. 220)

**02.** ఒకచోట తన (షైతాన్ ప్రేరిత) వాణిపై విశ్వాసముంచుటను అల్లాహ్‌చే అవతరింపబడిన పూర్వ గ్రంథములపై విశ్వాసముంచుటతో సమానమని తీర్మానము చేయుచున్నాడు(మిర్జాఖాదియానీ).

**03.** తౌరాత్, ఇన్‌జీల్ మరియు పవిత్రమైన ఖుర్‌ఆన్‌ల పై ఉన్నంత విశ్వాసము, నాపై అవతరింపబడిన దివ్యవాణిపై గలదు. ("అర్బయీన్" నంబర్ 4, పుట 25, కర్త మిర్జా ఖాదియానీ)

**04.** ఖాదియానీ పత్రిక "అల్‌ఫజ్ల్ ఖాదియాన్" యొక్క ప్రాపగాండ ఇట్లున్నది: "పై అభిసూచికలతో ప్రస్ఫుటముగా తెలియుచున్న విషయ మేమనగా, మిర్జా తన మనోవాణులను (ఇల్హామాత్) అల్లాహ్ వాక్కులని తీర్మానించు చున్నాడు. మరియు తన వాక్కులకు పవిత్రమైన ఖుర్‌ఆన్, తౌరాత్, మరియు ఇన్‌జీల్ యొక్క వాక్కులతో సమాన స్థాయి కలదని భావించు చున్నాడు. (ఖాదియానీ పత్రిక అల్‌ఫజ్ల్ ఖాదియాన్, సంపుటి 22, నంబరు 24, 13.1.1935)

## 04. ఖుర్‌ఆన్‌లో ఖాదియాన్ ప్రస్తావన

తన చిత్త ప్రేరిత వాక్యములను పవిత్రమైన ఖుర్‌ఆన్ తో సంబంధము కలుపుట మరియు ఈ వాక్యములు, పదములు, పవిత్రమైన ఖుర్‌ఆన్‌లో కూడ కలవని చెప్పి పవిత్రమైన ఖుర్‌ఆన్‌ను తృణీకరించెను. వాస్తవమునకు అవి ఖుర్‌ఆన్‌లో లేవు. తన షైతానీ ప్రేరితవాణి ఖుర్‌ఆన్‌తో సమానమని చెప్పుటయేగాక, తన మనోభావమలను ఖుర్‌ఆన్‌లో కలవని చెప్పి అసంబద్ధపు బలప్రయోగము కూడ చేసెను. అందుకు తన జన్మస్థలమైన "ఖాదియాన్" యొక్క విశిష్టతను చాటుటకు ఇట్లు చెప్పెను:

"ఇన్నా అన్‌జల్‌నాహు ఖరీబమ్మినల్‌ఖాదియాన్" కూడ పూర్వమే మనోవాణి ద్వారా నాకు తెలియ వచ్చినది. ఖాదియాన్‌లో అవతరింపబడిన

ప్రస్తావన ఉన్న, పై మనోవాణి అవతరింపబడిన రోజు, పరమదార్శనికత (కష్ఫ్) ద్వారా నా సోదరులు మర్‌హూమ్ మిర్జా గులామ్ అహ్మద్ ఖాదిర్ నాదగ్గర కూర్చొని ఎలుగెత్తి పవిత్రమైన ఖుర్‌ఆన్‌ను చదువుకొను చున్నారు. అప్పుడు పై వాక్యమును చదివిరి. అందులో ఖాదియాన్ పేరు వ్రాసియుండుట విని నేను అశ్చర్యపోవుటను ఆ రోజు దర్శించితిని. ఖాదియాన్ ప్రస్తావన పవిత్రమైన ఖుర్‌ఆన్‌లో యున్నదని అప్పుడు నేను గ్రహించితిని. పవిత్రమైన ఖుర్‌ఆన్‌లో మూడు పట్టణముల పేర్లు గౌరవ ప్రదముగా పేర్కొనబడి యున్నవి. మక్క, మదీనా, మరియు ఖాదియాన్ అని అప్పుడు నేను వ్రాసితిని. అనేక సంవత్సరముల తరువాత పరమదార్శినిక ద్వారా ఈ విషయము నాకు చూపబడినది. (రూహానీ ఖజాయిన్, భా. 3, పే. 138-139)

దీనితో మిర్జా ఖాదియానీ ఖుర్‌ఆన్ పఠనము కూడ చేయలేదని తెలియు చున్నది. ఒకవేళ పఠనము చేసియుండిన పవిత్రమైన ఖుర్‌ఆన్‌లో ఖాదియాన్ పేరు ఉన్నది లేనిది తెలసి యుండెడిది. మిర్జా సోదరుని ఖుర్‌ఆన్ పఠనముతో, మిర్జాకు తెలిసి వచ్చినదన్న విషయము, మిర్జా ఎన్నడును స్వయముగా ఖుర్‌ఆన్ పఠనము చేయలేదని తెలియు చున్నది.

## 05. హదీసులు నమ్మదగినవి కాదు - మిర్జా ఖాదియానీ ఉవాచ

పవిత్ర హదీసులు (మహాప్రవక్త పవిత్ర సూక్తులు) ఇస్లామ్‌లో ప్రామాణికమైనవి అని ముస్లిములందరి ప్రగాఢ విశ్వాసము. ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తమ సద్వాక్కులు, బోధనలు మరియు తమ మహిమాన్విత చర్యలు, ఆచరణల ద్వారా అల్లాహ్ గ్రంథమైన ఖుర్‌ఆన్ లోని ఆదేశములకు భాష్యములు వివరణలు ప్రసాదించిరి. కాని అట్టి హదీసులను గురించి ఖాదియానీల అభిప్రాయమును పరిశీలించండి:

మిర్జా ఖాదియానీ ఇట్లు చెప్పుచున్నాడు:

**01.** నేను అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెప్పు చున్నాను: నా ఈ ప్రకటనలకు ప్రాతిపదికలు హదీసులు గావు, ఖుర్ఆన్ మరియు నా పై అవతరింపబడిన అల్లాహ్ యొక్క పవిత్రవాణి. కాని నేను నా సమర్థన కొరకు ఖుర్ఆన్‌ను అనుసరించి యున్న హదీసులను మరియు నా పై అవతరింప బడిన అల్లాహ్ వాణిని మాత్రమే పేర్కొనెదను. మిగిలిన హదీసులను నేను చెత్తలాగ పారవేసెదను. (రూహానీ ఖజాయిన్, భా. 19, పే. 140)

ఇంకను ఇట్లు పలుకు చున్నాడు:

**02.** తీర్మానము చేయగల వ్యక్తికి, అల్లాహ్ ప్రబోధమును పొంది, హదీసుల నుండి కొంత భాగమును స్వీకరించుటకు మరియు కొంత భాగమును రద్దు చేయుటకు హక్కు కలదు. (రూహానీ ఖజాయిన్, భా. 17, పే. 51)

మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ ఇట్లు చెప్పు చున్నాడు:

మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) ద్వారా మేము విన్నమాటలు, హదీసులు (ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి) హదీసు ఉల్లేఖనముల కన్నా (ఎక్కువ) ప్రామాణికమైనవి. ఎందుకనగా, మేము ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి నోటి నుండి స్వయముగా హదీసులు వినియుండలేదు. (దిన పత్రిక "ఆల్‌ఫజ్‌లె ఖాదియాన్" 29-4-1915, ఖాదియానీయ శాస్త్ర పరిశోధనా గ్రంథముపుట 272)

**04.** మిర్జా ఖాదియానీ ఇట్లు చెప్పు చున్నాడు:

ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి హదీసులను, నాపై అవతరింపబడిన వానినితో పోల్చిన, ఆ హదీసులకు ఎటువంటి ప్రాముఖ్యము లేదు. (అల్లాహ్ శరణు) (ఏజాజె అహ్మదీ, పుట 56)

# ఆరవ కాండము

# హజ్ విధి మరియు తత్సంబంధ పవిత్ర క్షేత్రముల తృణీకరణ

ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ధర్మసమాజము పవిత్ర ప్రదేశద్వయము (హరమైన్ షరీఫైన్) అనగా మక్కయె ముకర్రమ మరియు మదీనయె తయ్యిబహ్‌ల (అల్లాహ్ ఈ ప్రాంతముల గౌరవ మర్యాదలను పెంపొందుచు గాక) భూమి, విశ్వమంతటి కన్నా మహత్వపూర్వక మైనది, మరియు దివ్యతరమైనదని విశ్వసించు చున్నది.

అల్లాహ్‌రబ్బుల్ ఇజ్జత్ యొక్క దివ్యజోతుల క్రేంద్రము "కఅబ" యొక్క భూమి ఉన్నదన, ఆయన (అల్లాహ్) యొక్క దయ అవతరింపబడు ప్రాంతము "మదీన" అయి యున్నది. మదీనలో విశ్వమహా కారుణ్యమూర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు సేదదీరి యున్నారు. "బైతుల్లాహ్" యొక్క ధర్మయాత్ర (హజ్) ఇస్లామ్ యొక్క పంచమహాదివ్య కర్మలలో (అర్కానె ఖమ్‌స) ఒకటి. ఈ హజ్ యాత్ర ప్రేమాభిమానములతో నిండినది. మరియు హజ్ యాత్రలో అల్లాహ్ దాసులు తమ వినయ వినమ్రతలను సంపూర్ణముగా వ్యక్తపరచెదరు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అనుచరులు (ముసల్మానులు) ఈ దివ్య యాత్రలో పవిత్ర మదీనా క్షేత్ర దర్శనము కూడ చేయుదురు. కానీ మిర్జా ఖాదియానీ లాంటి ధూర్తుడు, కపటి, మోసగాడు, కుయుక్తి ఏ విధముగా ఈ పవిత్ర క్షేత్రమును కించపరచెనో, తన జన్మ స్థలమును ఖాదియాన్‌తో, పై దివ్య క్షేత్రములకు లంకె పెట్టెనో చూడుడు. మరియు ఖాదియాన్ యొక్క దర్శనము హజ్ యాత్రగా వర్ణించి, పవిత్ర విధి (ఫర్జ్) అయిన హజ్ యాత్రను మరియు దాని యొక్క వివిధ పుణ్య మజిలీలను అపహాస్యము పాలు చేసెను.

## 01. మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వర యొక్క ఉన్నత మహిమలు అంతమొందినవి

మక్కతుల్ ముకర్రమ మరియు మదీనయె మునవ్వర ఇస్లామ్ ప్రపంచములో అతి పవిత్రము మరియు అత్యంత విశిష్టము లైనవి. ఇక్కడి నుండియే ఇస్లామ్ సందేశము ప్రపంచ మంతట వ్యాపించెను. ఇచ్చటి నుండియే

సత్య సన్మార్గపు తేజస్సులు నేటికిని ప్రపంచ వ్యాప్తముగా ప్రసరించు చున్నవి. ముస్లిమ్‌లు మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వర వెళ్ళినప్పుడు కత్‌బతుల్లాహ్ మరియు రౌజయె అత్‌హర్ (ప్రవక్తగారి సమాధి) లను దర్శించుకొని పావనులగుదురు. అధ్యాత్మిక ఔన్నత్యమును, మానసిక ప్రశాంతతను పొందుదురు. ఖాదియానీ తెగ, ఇస్లామ్ తృణీకారపు నేరస్థులు, పాపులైనందు వల్ల, వీరి సాహిత్యములో మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వర పట్ల కూడ ఛీత్కార పూరిత వ్రాతలు ప్రస్ఫుటముగా కానవచ్చు చున్నవి. మిర్జా ఖాదియానీ కుమారుడు మిర్జా బషీరుద్దీన్ మహ్‌మూద్ ఇట్లు వ్రాయు చున్నాడు:

"హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ) దీనిని గురించి ఇట్లు ఆదేసించెను: ఎవరైతే మరల మరల ఇక్కడకు (ఖాదియాన్‌కు) రాకుందురో, వారి విశ్వాసముపై నాకు విశ్వాసము లేదు. ఎవరైతే ఖాదియాన్‌తో సంబంధముంచుకొనరో, వారు తెగ నరక బడుదురు. మీలో కూడ ఎవరు అట్లగుదురో అని నాకు భయమున్నది. మరి ఈ తాజా పాలు ఎప్పటి వరకు ఉండును? చివరకు తల్లుల పాలు కూడ ఎండిపోవును. మక్క, మదీనాల రొమ్ములనుండి పాలు ఎండిపోలేదా? (హఖీఖతుర్రుత్‌యా, 46, సుబూత్ హాజిర్ హై నుండి గ్రహించప బడినది, పుట 333)

## 02. ఖాదియాన్ యొక్క ఉన్నత మహిమలు

మిర్జా ఖాదియానీ పవిత్ర విధి హజ్ యొక్క విశేష విశిష్టతలను బుగ్గిపాలు చేయుచు ఇట్లు చెప్పు చున్నాడు:

"ప్రజలు సాధారణముగా మరియు ఐచ్ఛికముగా హజ్ చేయుటకు వెళ్ళుదురు. కాని ఇక్కడ (ఖాదియాన్) కు వచ్చుట ఐచ్ఛిక హజ్ (నఫిల్ హజ్) కన్నను అధిక పుణ్యము నిచ్చును. మరియు నిస్తేజముగా నుండుటలో నష్టము మరియు అపాయము కలదు. ఎందులకన, ఇది అంబర పరంపర మరియు అల్లాహ్ ఆదేశము. (రూహానీ ఖజాయిన్, సంపుటి 5, పుట 352)

మిర్జా బషీరుద్దీన్ "ఖాదియాన్‌ను" మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వరతో సమానముగా భావించెను. ఈ విషయముగా అతని

కొన్ని నేరభరిత వివరణలను ఆలకించుము:

**01.** ఖాదియాన్ భూమి దివ్యమైనది. ఇక్కడ మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వర లాంటి దివ్యత్వము అవతరింపబడు చుండును. (పత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 11, డిశంబరు, 1932, ఖాదియానీ మత శాస్త్ర పరిశీలన నుండి గ్రహింపబడినది. పుట 74)

**02.** ఖాదియాన్‌లో మన పవిత్ర ప్రదేశము లున్నవి. మన వద్ద మరియు ఇతర ప్రవక్తలను నమ్మువారి వద్ద, వారి ప్రవక్తల ప్రదేశములు పవిత్రమైనంత పవిత్రముగా, మనకు ఖాదియాన్ యొక్క కొన్ని ప్రాంతములు పవిత్రముగా యున్నవి. (పత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 14.4.1921, ఖాదియానీ మత శాస్త్ర పరిశీలన నుండి గ్రహింపబడినది.)

**03.** అల్లాహ్, ఈ ప్రాంతమును (ఖాదియాన్‌ను) ప్రపంచము మొత్తమునకు నాభిగా జేసెను. మరి దీనిని యావత్ ప్రపంచమునకు "తల్లి"గా జేసెను. మరియు ప్రపంచ మంతటికి ఇక్కడ నుండియే కటాక్షములు లభించ గలవు. అందువల్ల ఈ ప్రాంతము ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకొని యున్నది. (పత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 3.1.1925, ఖాదియానీ మత శాస్త్ర పరిశీలన నుండి గ్రహింపబడినది.)

**04.** మరియు అల్లాహ్ దివ్య చిహ్నముల సందర్శనము కూడ అవసరము. ఇక్కడ (ఖాదియాన్‌లో) అనేకములైన దివ్య చిహ్నము లున్నవి. ఉదాహరణకు ఇదే సభ జరుగుచున్న ప్రదేశము .........ఇదే విధముగా మస్‌జిదె ముబారక్, మస్‌జిదె అక్‌సా, మినారతుల్ మసీహ్ అల్లాహ్ చిహ్నములై యున్నవి. ఈ ప్రదేశములు విహారము కొరకు గాక, అల్లాహ్ చిహ్నములను దర్శించుటకు వెళ్ళ వలసి యున్నది. అట్లు చేసిన, అల్లాహ్ యొక్క కరుణ కటాక్షములతో లాభము కలుగును. (పత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 8.1.1933, ఖాదియానీ మత శాస్త్ర పరిశీలన నుండి గ్రహింపబడినది. పుట 841)

**05.** అల్లాహ్ యొక్క మసీహ్ (మిర్జా ఖాదియానీ) ఖాదియాన్‌ను కేంద్రముగా పేర్కొనెను. మరియు దీనిని దివ్య ప్రదేశ మనియు, సృష్టిజాలపు వలస ప్రాంతమనియు, పేర్కొనెను. మరియు ఇట్లు చెప్పెను:

ఖాదియాన్ భూమి ఇప్పుడు గౌరవ ప్రదమైనది

సృష్టిజాలపు సమూహముతో, హరమ్ భూమిలాగైనది.

మరి ఎవరైతే ధర్మవలసగా (హిజ్రత్) ఖాదియాన్‌కు వచ్చుటకు కోరుకొనరో, వారి విశ్వాసముపై నాకు అనుమానమున్నది. (ఖాదియానీ పత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 25.12.1928, ఖాదియానీ మతశాస్త్ర పరిశీలననుండి గ్రహింపబడినది.పుట 845)

## 03. ఖాదియానీయుల వార్షికోత్సవము హజ్‌యాత్రకు ప్రత్యామ్నాయము

హజ్ యాత్ర ఇస్లామ్ యొక్క ఐదవ పునాది. ఇది ఆర్థిక, శారీరక శక్తి స్తోమత గల ప్రతి ముస్లిమ్‌పై జీవితములో ఒక పర్యాయము విధిగా చేయవలసి యున్నది. అత్యంత పవిత్రము మరియు ప్రాముఖ్యముగల ఈ విధిని నిర్వహించుటకు సౌదీ అరబ్ వెళ్ళవలయునని ప్రతి ముస్లిమ్‌కు తెలియును. అక్కడ ముస్లిమ్‌లు కత్‌బతుల్లాహ్ యొక్క ప్రదక్షిణము చేయుదురు. అర్ఫ మైదానములోను, మినా ప్రాంతములోను, మరియు ముజ్‌దలఫా క్షేత్రములోను, మజిలీ చేయవలసి యుండును.

హజ్ నియమము లన్నియు మక్కతుల్ ముకర్రమా మరియు చుట్టుపట్లనే ఆచరించ వలసి యున్నది. “ప్రత్యామ్నాయ హజ్ యాత్ర” అనునది ఏదియు ఇస్లామ్‌లో లేదు. ఇది కేవలము ఖాదియానీ తెగ యొక్క మానస కల్పిత కుతంత్రము. మరియు స్వయం కల్పిత దుష్కృత్యము. ఈ తత్వము ద్వారా ముస్లిములను హజ్ విధి నుండి తప్పించే అత్యంత నీచమైన ప్రయత్నము. ఈ పరంపరలో ఖాదియానీ తెగ యొక్క దూషణ భూషిత తప్పిదములు పరిశీలించండి:

**01. ఖాదియాన్‌లో హజ్:** మిర్జా బషీరుద్దీన్ ఇట్లు చెప్పు చున్నాడు: “హజ్ యాత్రకు స్తోమత కలిగిన ధనవంతులు మాత్రమే పోగలరు. కానీ అల్లాహ్ ఉద్యమములు తొలుత బీదలలో వ్యాప్తి చెంది మనగలిగినవి. మరియు అల్లాహ్ బీదలను హజ్ యాత్ర నుండి తప్పించి యున్నాడు. అందువల్ల అల్లాహ్ మరొక ప్రత్యామ్నాయ హజ్ కార్యక్రమమును – ఎవరిచేతనైతే ఇస్లామ్ అభివృద్ధి కార్యక్రమమును చేయించుకొన వలెనని తలంచెనో, అట్టి బీదవారైన భారతీయుల కొరకు ఏర్పాటు చేసెను. (ఖాదియానీ పత్రిక అల్‌ఫజ్‌లె ఖాదియాన్, 1.12.1932, ఖాదియానీ మతశాస్త్ర పరిశీలననుండి గ్రహింపబడినది.పుట 439)

1914వ సంవత్సరములోని వార్షికోత్సవములో బషీరుద్దీన్ మహ్మూద్ ఇట్లు చెప్పెను:

**02.** “ఈ రోజు ఉత్సవపు మొదటి రోజు. మన ఈ ఉత్సవము కూడ హజ్ వలె ఉన్నది. హజ్‌ను విశ్వాసుల అభివృద్ధి కొరకు అల్లాహ్ ప్రత్యేకించెను. ఈ రోజు అహ్మదీల కొరకు మతపరముగా హజ్ లాభదాయకము. కాని దీని అసలు ఉద్దేశ్యమైన జాతి అభ్యున్నతి, జాతికి లభ్యము కాదు. ఎందుకనగా, హజ్ యాత్రా ప్రాంతము, అహ్మదీయులను (ఖాదియానీలను) నరికివేయుట ధర్మసమ్మతమని (జాయిజ్) భావించువారి పాలనలో నున్నది. అందుకుగాను అల్లాహు తఆలా ఖాదియాన్‌ను ఈ కార్యక్రమము నిర్వహించుట కొరకు ఎంచుకొనెను. ఏ విధముగానైతే హజ్‌లో పాపకార్యములు, తగువులు నిషిద్ధములో, ఈ సభలో కూడ నిషేధింప బడినవి. (బరకాతె ఖిలాఫత్, పుట 5, గత మూలము నుండి)

**03. హజ్ ఏ ప్రాంతములో? మక్కాలోనా? ఖాదియాన్‌లోనా?** ఒక బాధ్యతగల ఖాదియానీ పెద్దమనిషి ఇట్లు చెప్పుచున్నాడు:

అహ్మదియత్ వదిలి పెట్టిన అనగా హజ్రత్ మిర్జా సాహబ్ (ఖాదియానీ) ను వదిలిన ఇస్లామ్ ఎండిపోయినదై యుండును. అట్లే ప్రత్యామ్నాయ హజ్‌ను విడిచి, మక్కాలో చేయు హజ్ కూడ ఎండిపోయి నట్లుండును. ఎందుకనగా ఈ రోజులలో అక్కడ హజ్ ఆశయములు నెరవేరవు. (పత్రిక పైగామె సులహ్, 19.4.1933, మునుపటి మూలము నుండి)

**04. ఐచ్ఛిక హజ్‌ను మించిన హజ్ :** మిర్జా గులామ్ ఖాదియానీ, ఖాదియాన్‌లోని వార్షిక ఉత్సవములో పాల్గొనుటకు మక్కా వెళ్ళి ఐచ్ఛికపు హజ్ చేయుట కన్నా ఎక్కువ పుణ్యప్రదము అని పలికెను. అతడు ఇట్లు వ్రాయు చున్నాడు:

ఇక్కడ ఐచ్ఛిక హజ్ కన్నను అధిక పుణ్యము లభించును. మరియు అజాగ్రత వలన అపాయము కలుగును. ఎందువలన అనగా పరంపర దివ్యమైనది మరియు ఆదేశము అల్లాహ్ నుండి వచ్చినది. (ఆయినాయె కమాలాతె ఇస్లామ్, పుట 352, రూహాని ఖజాయిన్, సంపుటి 5, పుట 352)

## 04. బైతుల్ ముఖద్దస్ ఖాదియాన్ (పంజాబ్) లో కలదు

ముస్లిమ్‌ల ప్రతి బాలుడు కూడ బైతుల్ ముఖద్దస్ పాలస్తీనాలో కలదని ఎరుంగును. ఇది ముస్లిమ్‌ల తొలి ఖిబ్లా. మెత్‌రాజ్ యొక్క గగన ప్రయాణము మక్కయె ముకర్రమ నుండి బయలుదేరిన తరువాత హజ్రత్ జిబ్రయీలు మరియు అల్లాహ్ సందేశహరులు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారుల తొలిమజిలీ బైతుల్ ముఖద్దస్ అయినది. ఇక్కడ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ప్రవక్తలందరికీ నమాజులో ఇమాముగా వ్యవహరించిరి. మరియు ఇక్కడి నుండియే గగన ప్రయాణము ప్రారంభమైనది. పవిత్రమైన ఖుర్ఆన్ నందలి బనీఇస్రాయీల్ సూరహ్ లోని మొదటి వాక్యము నందలి "మస్‌జిదె అక్సా" అను పదమునకు అర్థము "బైతుల్‌ముఖద్దస్" అయి యున్నది. కాని ఈ సమస్త విశిష్టతలు మరియు యదార్థములకు విరుద్ధముగా ఖాదియానీ తెగ మస్‌జిదె అక్సా యున్న పాలస్తీనాకు బదులు ఖాదియాన్, పంజాబ్‌లో యున్నట్లు విశ్వసించు చున్నారు. అందువల్ల, ఖాదియానీ పత్రిక "అల్‌ఫజ్ల్" ఇట్లు వివరించు చున్నది:

పవిత్రమైన ఖుర్ఆన్ నందలి బనీఇస్రాయీల్ సూరహ్ లోని మొదటి వాక్యము నందలి 'మస్‌జిదె అక్సా' అను పదమునకు అర్థము ఖాదియాన్‌లోని మసీదు అని అర్థమట. అందుకే ఇట్లు చెప్పెను, (మిర్జా). "మెత్‌రాజ్‌లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మస్‌జిదె హరామ్ (కత్‌బతుల్లాహ్) నుండి మస్‌జిదె అక్సా వరకు ప్రయాణము గావించిరి. ఆ మస్‌జిదె అక్సా ఇదియే. అనగా ఖాదియాన్‌లో తూర్పున ఉన్న మసీదు. ఇది మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) యొక్క మహత్యములు మరియు దివ్య చర్యల ప్రతిరూపముగా వెలసి యున్నది. ఇది ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తరఫున కానుకగా ప్రసాదితమైనది. (అఫ్‌జలె ఖాదియాన్, 21.8.1933)

మరొకచోట, మిర్జా ఖాదియానీ పైమాటల వివరణ ఇట్లు తెలిపి యున్నాడు: అల్లాహు తఆలా బనీఇస్రాయీల్ సూరహ్ లోని మొదటి వాక్యము నందు దీని వైపుననే సంజ్ఞ చేసెను. మరియు మస్‌జిదె అక్సా ఇదియే. దీనిని మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) కట్టించెను. (మజ్‌మూఅయె ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 293)

## 05. కలిమ చదివికూడ ఖాదియానీలు ధర్మభ్రష్టులు - ఎందువల్ల?

ఖాదియానీలు కలిమయె తౌహీద్ చదివి కూడ నటన చేయు చున్నప్పుడు, సాధారణ ముస్లింలకును, మరియు కొన్ని సందర్భములలో బాగుగా చదువుకొన్న వారికి సహితము ఇట్లు తప్పుగా అర్థము చేసికొనుటకు అవకాశము కలుగు చున్నది. అది ఏమనగా, “ఈ ఖాదియనీలు కలిమ చదివేవారు. వీరిని కాఫిర్ (మతభ్రష్టులు) అని చెప్పుట మరియు వీరిని కాఫిర్ అని తలంచుట ఎంత వరకు సమంజసము?” అని. అంతేగాక వీరు గట్టిగా ఒక ముస్లిమ్‌ను కాఫిర్‌గా భావించుటను నిరసిస్తూ ఆదేశించిన ఖుర్ఆన్ వాక్యములు, హదీసులు చదువుదురు.

ఇక్కడ రెండు విషయములు అర్థము చేసుకో వలసి యున్నది. కలిమయె తౌహీద్ లోని పదములు చదివినంత మాత్రమున సరిపోవునా? వాటి యొక్క అర్థమును, భావమును కూడ తెలుసుకొని, అంగీకరించి విశ్వసించ వలసిన అవసరము లేదా?

ఒక సాధారణ మరియు కొద్దిపాటి చదువుగల ముస్లిమ్ కూడ కలిమ చదువుటతో బాటు దాని అర్థమును, భావమును కూడ అంగీకరించి, విశ్వసించుట అత్యంత అవసరమని బాగుగా ఎరుంగును. కలిమ పదములు నోటితో వల్లించినంత మాత్రమున ముస్లిమ్ అగుటకు చాలుననిన, అనేకులు హిందూ రాజకీయ నాయకులు కూడ ముస్లిమ్‌లని అనిపించుకొన గలరు. వీరు ఇఫ్తార్ పార్టీలలో ముస్లిమ్‌లను సంతోషింపజేయుటకు కలిమ చదువు చుందురు. మరియు ముస్లిమ్‌లతో కలసి నమాజ్ కూడ చేయుచుందురు. అంతమాత్రమున వీరు ముస్లిములేనా? కాదు.

రెండవ విషయమేమనగా, కలిమ యొక్క సార్వజనీన అర్థము అనగా యావత్ ప్రపంచ మందలి ముస్లిమ్ లందరు అంగీకరించి, విశ్వసించు చున్నది మాత్రమే ప్రామాణిక మైనది. ఎవరైన ఒకరు తన ఇష్టము వచ్చిన వేరు అర్థమును, భావమును కల్పించుకొని, దానినే మనసు నందుంచుకొని, కలిమ చదివిన అది ప్రామాణికమైనది కాదు. ఉదాహరణమునకు ఎవరైన ముస్లిమ్ కలిమ చదివిన, దానిలోని “లా యిలాహ ఇల్లల్లాహు” కు అర్థము “అల్లాహ్ తప్ప మరెవ్వడును ఆరాధింప బడుటకు అర్హుడు కాడు.” అంతేకాక, అల్లాహ్ తప్ప వేరొకడు పోషకుడు

(రబ్) లేడు, వేరెవ్వరూ సృష్టిజాలమును పుట్టించువాడు (ఖాలిఖ్) లేడు, వేరెవ్వరూ ఆహారాదులు ప్రసాదించు వాడు (రజ్జాఖ్) లేడు, అనికూడ అర్థము చేసుకొని భావించుకొని చదువును. అట్లుకాక, కలిమకు పై అర్థములు భావములు ఈ కలిమాలో లేవు అని చెప్పి, "అల్లాహ్ కాకుండ వేరేవారిని కూడ "రబ్" అని విశ్వసించు చున్నాను. మరియు కలిమలోని "ముహమ్మదు రసూలుల్లాహ్" కు ఇట్లు వక్రభాష్యము చెప్పుచు, "పదునాలుగు శతాబ్ధముల వరకు మక్కా నగరములో జన్మించిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ప్రవక్తగా నుండిరి. పదునాలుగవ శతాబ్ధము తరువాత "ముహమ్మదు రసూలుల్లాహ్" అనగా మిర్జా గులామ్ ఖాదియానీ అని భావము. ఇతడు అద్భుత రూపములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి యొక్క ద్వితీయ జన్మ పొంది అవతరించెను.(అల్లాహ్ క్షమించుగాక) అని పెడర్థములు, స్వయంకల్పిత భావములతో కలిమను చదివిన, అది ప్రామాణికమైన కలిమ చదువుట కానేరదు.

గులామ్ ఖాదియానీ తాను ప్రకటించు కొన్నట్లు, ప్రవక్తయే అయి యుండిన, మీరు అతని పేరుతో కూడిన కలిమ ఎందుకు చదువరు? అని ఒకవేళ ఖాదియానీలను ప్రశ్నించిన, మిర్జా కుమారుడు మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ. తన పత్రిక "కలిమతుల్ ఫస్ల్"లో దీనికి రెండు సమాధానము లిచ్చెను. ఈ రెండు సమాధానములను బట్టి సాధారణ ముస్లిమ్‌లు మరియు ఖాదియానీయుల కలిమాలో ఉన్న భేదములు తెలియనగును. మరియు సాధారణ ముస్లిమ్‌ల కలిమాలో ఉన్న రెండవ భాగము "ముహమ్మదు రసూలుల్లాహ్"కు వీరు ఏమి అర్థము చెప్పుచున్నారో కూడ తెలియనగును.

మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ. యొక్క మొదటి జవాబు ఏమనగా:

"ముహమ్మదు రసూలుల్లాహ్" యొక్క పేరు కలిమలో ఎందుకు చేర్చినారనగా, ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ప్రవక్తల నాయకుడు. మరియు ప్రవక్త లందరి కన్నా కడపటి వారు. మరల ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి పేరెత్తి నప్పుడు మిగిలిన ప్రవక్త లందరు స్వయముగా (పరిధి) లోపలికి వచ్చెదరు. ప్రతి ఒక్కరి పేరు వేరు వేరుగా పలుకు ఆవసరము లేదు."

కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) వచ్చిన తరువాత ఒక భేదము తప్పనిసరిగా కలిగినది. అదేమనగా, మసీహ్ మౌవూద్, (మిర్జా) యొక్క ఆగమనమునకు మునుపు "ముహమ్మదు ర్రసూలుల్లాహ్" యొక్క భావములో ఆయన గారి కన్నా మునుపు వచ్చిన ప్రవక్తలు చేరి యుండిరి. కాని మసీహ్ మౌవూద్ (మిర్జా) ఆగమనము తరువాత "ముహమ్మదు ర్రసూలుల్లాహ్" భావములో ఒక ప్రవక్త అధికమైనాడు.

"కాబట్టి ఇప్పుడు కూడ ఇస్లామ్‌లో చేరుటకు ఇదే కలిమ అవసరమై ఉంటుంది. కానీ మసీహ్ మౌవూద్ (మిర్జా) రాకతో "ముహమ్మదు ర్రసూలుల్లాహ్" భావములో ఒక ప్రవక్త అధిక మయ్యెను, భేదమింతేను."

ఇది ఖాదియానీలు మరియు ముస్లిమ్‌లలో ఉన్న మొదటి భేదము. దీని సారాంశ మేమనగా, ఖాదియానీల చెంత కలిమ భావములో మిర్జా ఖాదియానీ కూడ చేరియున్నాడు. ముస్లిమ్‌ల కలిమ యొక్క భావములో ఈ క్రొత్త ప్రవక్త యొక్క హెచ్చు తగ్గుల కల్తీ లేకుండ పరిశుద్ధమై యున్నది.

ఇంక రెండవ భేదమును గురించి మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ. ఇట్లు వ్రాయు చున్నాడు: "ఒకవేళ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి దివ్యనామము కలిమ చివర అంతిమ ప్రవక్త అయినందున చేర్చబడినదని భావించినను, అప్పుడు కూడ ఎలాంటి ఇబ్బంది లేదు. మనకు క్రొత్త కలిమ అవసరము రాదు. ఎందుకనగా, మసీహ్ మౌవూద్ (మిర్జా ఖాదియానీ) నబీ కరీమ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కన్నా వేరు గాదు. ఎందుకనగా, అతను (మిర్జా) స్వయముగా ఇట్లు చెప్పు చున్నాడు: "సార వజూదీ జూదహూ" (అనగా నా కాయము ముహమ్మదు ర్రసూలుల్లాహ్ కాయమై పోయెను. మరియు "మన్ ఫరజ బైనీ వ బైనల్ ముస్తఫా ఫమా అరఫనీ వమా రఆనీ." (అనగా ఎవడైతే నన్ను మరియు నబీ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారిని వేరు వేరుగా భావించునో, అతడు నన్ను గుర్తించ లేడు మరియు చూడ లేదు.) ఇది ఎందువలన అనగా అల్లాహు తఆలా యొక్క వాగ్దానము ఏమనగా, అతడు మరొకమారు అంతిమ ప్రవక్తను భూలోకమునకు పంపును. (అల్లాహ్ శరణు) ఇస్లామ్ వ్యాప్తికి స్వయముగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు రెండవ మారు భూలోకమునకు ఏతెంచిరి. కాబట్టి మనకు మరొక వేరు కలిమ యొక్క అవసరము లేదు. ముహమ్మదు ర్రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి

స్థానములో వేరొకరు వచ్చి యుండిన వేరు కలిమ అవసరమై యుండెడిది. (కలిమతుల్ ఫస్ల్, పుట 158)

**ముస్లిమ్‌లు మరియు ఖాదియానీల కలిమలో ఈ క్రింది భేదమున్నది:**

ముస్లిమ్‌ల వద్ద కలిమ షరీఫ్‌లోని "ముహమ్మదు రసూలుల్లాహ్" యొక్క అర్థము మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ అనియు, ఖాదియానీల చెంత "ముహమ్మదు రసూలుల్లాహ్" యొక్క అర్థము మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ అని. ఈ విధముగా "ముహమ్మదు రసూలుల్లాహ్" యొక్క అర్థము, భావములలో భేదముండుట మూలముగా ఖాదియానీల కలిమ యొక్క యదార్థత తేటతెల్లమైనది. అందువల్ల కలిమ చదినాకూడ వర్గ, విధాన, భావ భేదముల వల్ల యావత్ ప్రపంచములోని ముస్లిమ్‌లు, ఖాదియానీలను ఇస్లామ్ నుండి బహిష్కరింప బడిన వారని నిర్ధారించిరి.

## 06. ఖాదియానీల నేరములు క్లుప్తముగా

మిర్జా ఖాదియానీ అల్లాహ్ యొక్క ప్రవక్త అని విశ్వసించి నిస్సందేహముగా అంగీకరించు వానిని ఖాదియానీ అనెదరు. (అల్లాహ్ శరణు)

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు మిర్జా ఖాదియానీ రూపములో రెండవసారి ఈ ప్రపంచములో ఏతెంచిరి. (అల్లాహ్ శరణు)

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రవక్తత మొదటి రాత్రి చంద్రుని వలె, మిర్జా ఖాదియానీ ప్రవక్తత పున్నమి చంద్రుని వలె ఉన్నది. (అల్లాహ్ శరణు)

కలిమయె తయ్యిబలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ అన్న దానికి అర్థము అరబ్బీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ అనిగాక, ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి రెండవ ఆగమనము లేక అవతారము అయిన "అజమీ ముహమ్మద్" మిర్జా ఖాదియానీ అని భావించ వలయును. (అల్లాహ్ శరణు)

అల్లాహు తఆలా అందరి ప్రవక్తలను ఒకేరూపములో చూపించ

వలయునని అనుకొని, ప్రవక్తల నందరిని మిర్జా ఖాదియానీ రూపములో చూపించెను. (అల్లాహ్ శరణు)

అల్లాహు తఆలా మరియు అతని ఫరిష్తాలు మిర్జా ఖాదియానీ పై దరూద్ పంపుచున్నారు. (అల్లాహ్ శరణు)

పవిత్రమైన ఖుర్‌ఆన్ మిర్జా ఖాదియానీపై రెండవమారు అవతరింపబడెను. (అల్లాహ్ శరణు)

పవిత్రమైన ఖుర్‌ఆన్‌లో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి ప్రస్తావన ఉన్న చోట, ఇప్పుడు మిర్జా ఖాదియానీ అని (భావము) గ్రహించ వలయును. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీపై అవతరింపబడిన (అబద్ధపు) వాణి పవిత్రమైన ఖుర్‌ఆన్ లాంటిది. (అల్లాహ్ శరణు)

అల్లాహు తఆలా పవిత్రమైన ఖుర్‌ఆన్‌ను ఖాదియాన్ పొలిమేరలలో అవతరింప జేసెను. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ రహ్మతుల్‌లిల్ ఆలమీన్ అయి వున్నాడు. (అల్లాహ్ శరణు)

ఆకాశము నుండి అనేక పీఠములు దిగివచ్చినవి. అందులో మిర్జా ఖాదియానీ పీఠము సర్వోన్నతమైనది. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ యొక్క మానసిక వికాసము, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కన్నను గొప్పది. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ యొక్క ఆత్మబలము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి కన్న ఎక్కువ. (అల్లాహ్ శరణు)

అల్లాహు తఆలా మిర్జా ఖాదియానీ చేతిపై అందరు ప్రవక్తలచే ధర్మ వాగ్దానము (బయ్యత్) చేయించెను. (అల్లాహ్ శరణు)

అల్లాహు తఆలా మిర్జా ఖాదియానీ పై దరూద్ (ప్రశాంత వచనము)

పంపును. (అల్లాహ్ శరణు)

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తన మతమును పూర్తిగా వ్యాప్తి గావించ లేకపోయిరి. ఆ కార్యమును మిర్జా ఖాదియానీ పూర్తిగావించెను.

(అల్లాహ్ శరణు)

విశ్వములో ఇద్దరు స్త్రీలు అందరికన్న మిన్నయైన వారు. సయ్యిద్ ఆమిన, (మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి తల్లి) మరియు చరాఘ్ బీబీ ఉర్ఫ్ ఘసీటీ (మిర్జా ఖాదియానీ తల్లి) (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ కూతురు "సయ్యిదతున్నిసా" అయి యున్నది. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీతో నుండువారు, "సహాబా కిరామ్" అనబడుదురు. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ తో నుండు 313 మంది "అస్హాబె బదర్" వంటివారు. (అల్లాహ్ శరణు)

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి దివ్య వాక్కుల (హదీసుల) పై మిర్జా ఖాదియానీని "హకమ్" గా (తీర్పు చెప్పువానిగా) చేసి పంపబడెను. (అల్లాహ్ శరణు) ఇతడు ఏ హదీసును "నిజమైనది" అని చెప్పిన, అది నిజమని, మరియు ఏ హదీసును "తప్పు" అని చెప్పిన అది తప్పు అని భావించ వలయును. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ ఇంటివారు "అహ్లెబైత్" అయి ఉన్నారు. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ భార్య, "ఉమ్ముల్ ముఅ్మినీన్" (విశ్వాసుల మాతృమూర్తి) అయి యున్నది. (అల్లాహ్ శరణు)

ఖాదియాన్ మరియు రబ్వ అను పట్టణములు మక్క మరియు మదీన పట్టణముల వలె ఉన్నవి. (అల్లాహ్ శరణు)

మక్కయె ముకర్రమ మరియు మదీనయె మునవ్వర యొక్క మహత్యములు అంతమై పోయినవి. మరి ఇప్పుడు ఆ మహత్యములు ఖాదియాన్ నుండి లభించును. (అల్లాహ్ శరణు)

ఖాదియాన్ భూమి హరమెపాక్ (మక్కముకర్రమ) భూమిలా మహత్వ పూర్వకమైనది. (అల్లాహ్ శరణు)

మక్కయె ముకర్రమ యొక్క హజ్ యాత్రవల్ల ఇప్పుడు ఉద్దేశ్యములు నెరవేరవు. అందువల్ల ఖాదియాన్ యొక్క హజ్, ఇప్పుడు ప్రత్యామ్నాయ హజ్ అయి యున్నది. (అల్లాహ్ శరణు)

జన్నతుల్ బఖీకు మారుగా, ఇప్పుడు మిర్జా ఖాదియానీచే తయారు చేయబడిన శ్మశాన వాటిక, స్వర్గలోక పురమై యున్నది. ఎవరైతే ఇక్కడ ఖననము గావింపబడుదురో వారు స్వర్గవాసులు. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీ యొక్క వారసులు "ఖులఫాయె రాషిదీన్" (సన్మార్గులైన ప్రతినిధులు) అయి యున్నారు. (అల్లాహ్ శరణు)

ప్రవక్తల నందరిని విశ్వసించుట ఎంత అవసరమో, అట్లే మిర్జా ఖాదియానీని ప్రవక్తగా విశ్వసించుట కూడ అవసరమై యున్నది. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీని ప్రవక్తగా విశ్వసించని వాడు ఇస్లామ్ పరిధిని దాటిన వాడగును. అతడు కాఫిర్ మరియు నరకవాసి అగును. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీని ప్రవక్తగా విశ్వసించని వారు నిషిద్ధులు మరయు వేశ్యల సంతానము. (అల్లాహ్ శరణు)

మిర్జా ఖాదియానీని ప్రవక్తగా విశ్వసించని పురుషులు పందులు, మరియు విశ్వసించని స్త్రీలు ఆడకుక్కలు. (అల్లాహ్ శరణు)

ముస్లిమ్‌లను ఖైదీల వలె ఖాదియానీ అధికారుల ఎదుటకు తేబడు కాలము దగ్గరలోనే యున్నది. మిర్జా ఖాదియానీని ప్రవక్తగా విశ్వసించని వారు నిషిద్ధులు మరయు వేశ్యల సంతానము. (అల్లాహ్ శరణు)

**-: సమాప్తము :-**

Free Distribution of Telugu Books
Published By

## MAJLISE TAHAFFUZE
# KHATM-E-NUBUWWAT TRUST




www.alakramgraphics.in 7386460630

The 'MAJLISE TAHAFFUZE KHATM-E-NUBUWWAT TRUST' publishes and distributes religious content in different languages, on topics such as Seerat an-Nabi Sallallaho Alyhi Wasallam, the importance of Khatm-e-Nabuwwat, and the importance of rectification of Fitna-e-Qadiyaniat. Usually this content is distributed for free. We request all our Muslim brothers and sisters to donate generously to help this noble cause.

**MAJLISE TAHAFFUZE**
**KHATM-E-NUBUWWAT TRUST** (T.S & A.P)
#22-1-482/A, Adjacent, Masjid-e-Almas, Kaliqabar,
Chaderghat, Hyderabad-24, Telangana.
Mobile : 9849436632, 9985030527 E-mail : mtknap@gmail.com
A/c No. 19380100008353, Bank of Baroda Chanchalguda Branch Hyderabad.
www.facebook.com/mtknap